


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

ఈ స్థలం [22 సెంట్లు]

అమ్మబడును




సంప్రదించవలసిన నెంబర్లు


కె. అబెడ్నేగో(రాజు బాబు ) : 9985998066

సిహెచ్. సురేష్ : 9959996243

RAYAVARAM MANDAL, RAYAVARAM VILLAGE, EGDT : 533346

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 సంచిక : 157 తూర్పుగోదావరి జిల్లా ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 28 ఫిబ్రవరి 2026 పేజీలు : 12 వెల : 2/-



## ఈ ఏడాది చివరికి 10లక్షల ఇళ్లకు పైగా గృహప్రవేశాలు

- ఇళ్లు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలి
- గత ప్రభుత్వంలో హౌసింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డవారిని శిక్షిస్తాం
- అగ్రిటెక్, పంచ సూత్రాలతో వ్యవసాయ రంగం బలోపేతం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయం, హౌసింగ్ బడ్జెట్ పద్దుపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే సుమారు 3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేపట్టామని... మొత్తంగా ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు. శుక్రవారం అసెంబ్లీలో హౌసింగ్, వ్యవసాయ శాఖ పద్దులపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా శాఖల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "గత పాలకులు గృహ నిర్మాణం రంగంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక విధానాన్ని కూడా అస్తవ్యస్తం చేసి అవినీతికి పాల్పడ్డారు. ఈ అక్రమాల్లో భాగస్వాములైన వారిని చట్టపరంగా శిక్షిస్తాం. రాష్ట్రంలో 2.20 లక్షల మిగతా .. 2లో..

### వైకాపా నేత బొత్స సత్యనారాయణకు బ్రెయిన్ స్ట్రోక్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వైకాపా నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు గురువారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున అక్కడి సిటీ న్యూరో సెంటర్‌లో చేర్పించారు. ప్రస్తుతం బొత్సకు చికిత్స కొనసాగుతోందని.. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.


### ఆంధ్రప్రదేశ్‌కు మరో కీలక సంస్థ.. శ్రీసిటీలో ఏర్పాటు




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు మరో కీలక సంస్థ రానుంది. అమెరికా-జపాన్ సంయుక్త సంస్థ ప్రొటీరియల్.. తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఎలక్ట్రికల్ స్టీల్ సిటీ కర్మాగారం ఏర్పాటు చేయనుంది. మెట్‌గ్లాస్ ఇండియా పేరుతో దీన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. అల్లాయ్ రిబ్బన్‌ను ఇది ఉత్పత్తి చేయనుంది. ఈ సంస్థ తొలి దశలో 77 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 200 మందికి నేరుగా మిగతా .. 2లో..


### ద్వైపాక్షికంలో సరికొత్త శకం

- 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి భారత్, ఇజ్రాయెల్ బంధం
- నెతన్యాహుతో ప్రధాని మోదీ భేటీ
- త్వరలోనే ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలని నిర్ణయం
- 17 ఒప్పందాలపై సంతకాలు
- భారత పర్యటనకు రావాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జోగ్‌కు మోదీ ఆహ్వానం



**జెరూసలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్-ఇజ్రాయెల్ సంబంధాల్లో సరికొత్త శకం మొదలైంది. ఎన్నో కాల పరీక్షలకు నిలిచిన తమ బంధాన్ని ఇరు దేశాలు తాజాగా 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకున్నాయి. ఉభయ ప్రయోజనకర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) త్వరలోనే కుదుర్చుకోవాలనీ నిర్ణయించుకున్నాయి. ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో భారత ప్రధాని మోదీ గురువారం భేటీ అయ్యారు. ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా చర్చలు మిగతా .. 2లో..

### డీఎంకేలో చేరిన పన్నీర్ సెల్వం..



**విశ్వం వాయిస్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే బహిష్కృత నేత పన్నీర్ సెల్వం.. అధికారిక డీఎంకే పార్టీలో చేరారు. సీఎం స్టాలిన్ సెల్వంకు మిగతా .. 2లో..

### ఉత్తరాంధ్ర 'సుజల స్రవంతి'కి రూ.600 కోట్లు

- జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి నీళ్లు
- ప్రాధాన్య క్రమంలో మిగిలిన ప్రాజెక్టులు పూర్తికి కృషి - అసెంబ్లీలో మంత్రి నిమ్మల



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ.600 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అసెంబ్లీలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ మొత్తంలో 500 కోట్లు పనులకు, మరో 100 కోట్లు భూసేకరణకు కేటాయించినట్లు చెప్పారు. సుజల స్రవంతితో పాటు, ఉత్తరాంధ్రలో ప్రాధాన్య క్రమంలో మరో 11 ప్రాజెక్టులు గుర్తించి వాటికి మరో 460 కోట్లు కేటాయించినట్లు రామానాయుడు వివరించారు. 2014-19లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. సుజల స్రవంతి ద్వారా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, మిగతా .. 2లో..

### దిల్లీ మద్యం కేసులో ఊరట..

**కన్నీటిపర్యంతమైన కేజ్రీవాల్**



**విశ్వం వాయిస్ న్యూస్ :** దిల్లీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు ఊరట లభించింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ మిగతా .. 2లో..


### సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

- మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు
- తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం
- ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ
- సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు - వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి ఆగ్రహం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా మిగతా .. 2లో..

### వివేకా హత్య.. రెండేళ్ల తర్వాత మరోసారి సీబీఐ విచారణ



**పులివెందుల, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో రెండేళ్ల తర్వాత సీబీఐ మరోసారి విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులు సునీల్ యాదవ్ సోదరుడు కిరణ్‌కుమార్, భరత్‌కుమార్ యాదవ్ సోదరుడు మహేంద్ర యాదవ్‌ను విచారణకు రావాల్సిందిగా ఇప్పటికే నోటీసులు ఇచ్చింది. తాజాగా కడప జిల్లా పులివెందుల పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న సీబీఐ అధికారులు వారిని విచారించనున్నారు. మహేంద్ర యాదవ్ విచారణకు మిగతా .. 2లో..

### రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా 'నంది నాటకోత్సవాలు' నిర్వహించాలి

- క్రియేటివ్ ఎకానమీ ద్వారా ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి
- రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుకు కసరత్తు
- ఎఫ్.డి.సిపై సమీక్షా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించేలా పర్యాటక, చలనచిత్ర అభివృద్ధి సంస్థ, డిజిటల్ కార్పొరేషన్లు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఎఫ్.డి.సి మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథన్, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా .. 2లో..

### జనసేన పార్టీ కార్యాలయంలో వ్యక్తి హల్‌చల్

**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఓ వ్యక్తి హల్‌చల్ సృష్టించాడు. కార్యాలయం లోపలికి ప్రవేశించి ఇనుప రాడ్డుతో రెండు కార్లను ధ్వంసం చేశాడు. సమాచారం అందుకున్న మంగళగిరి పట్టణ పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఏమైనా కుట్ర దాగి ఉందా అనే కోణంలో ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విచారణ చేపట్టారు. నిందితుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

### కన్న బిడ్డల్లా హాస్టళ్ల విద్యార్థులను ఆదరించండి

**బీసీ హాస్టళ్లు, గురుకులాల సిబ్బందికి మంత్రి సవిత ఆదేశం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాళ్లను కన్న బిడ్డల్లా ఆదరించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, పరీక్షల నేపథ్యంలో హాస్టళ్లలో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. చిన్న పాటి ఆరోగ్య సమస్య తలెత్తినా తక్షణమే ఆ విద్యార్థులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తం సమీపంలోని ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. శ్రీకాకుళం రేళ్ల వీధి బీసీ హాస్టల్‌లో మిగతా .. 2లో..

### తల్లిదండ్రులకు ఆయేషా మీరా అవశేషాల అప్పగింత



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** 2007లో హత్యకు గురైన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా అవశేషాలను తల్లిదండ్రులకు అధికారులు అప్పగించారు. నేడు తెనాలిలో ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విజయవాడలోని కోర్టు ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలుదేరిన ఆయేషా తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని, నేరుగా తెనాలి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తన బిడ్డను అన్యాయంగా చంపేశారని ఆయేషా తల్లి శంషాద్ బేగం ఆరోపించారు. 19 ఏళ్లుగా పోరాటం మిగతా .. 2లో..

### పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చేశాం


**ప్రకటించుకున్న అఫ్గాన్..**



**విశ్వం వాయిస్ న్యూస్ :** పాక్- అఫ్గాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇరుదేశాల సరిహద్దుల్లో భీకర దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ గగనతలంలోకి ప్రవేశించిన పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చివేశామని అఫ్గాన్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మిగతా .. 2లో..

### రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నను అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు

**పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు/ఆగిరిపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆగిరిపల్లి మండలంలో కొత్త ఈదరలో శుక్రవారం రూ 9.31 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేశారు. ఇందులో భాగంగా ఆగిరిపల్లి మండలం మల్లిబోయినపల్లి - కొత్త ఈదర వరకు రూ 3.70 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన బీటి రోడ్ ను, అదేవిధంగా రూ1.25 కోట్లు వ్యయంతో కొత్త ఈదర గ్రామంలో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### ఈ ఏడాది చివరికి

## 10 లక్షల ఇళ్లకు పైగా గృహ ప్రవేశాలు

కుటుంబాలకు ఇంటి జాగాలు లేవు. వారందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఉచితంగా కేటాయిస్తాం. అందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలను ముమ్మరంగా చేపడుతున్నాం. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలను రాయచోటి నుంచి ప్రారంభించాం. ఈ ఏడాది ఉగాదిలోగా దాదాపు 3 లక్షల ఇళ్లల్లో గృహప్రవేశాలు చేయిస్తాం. జూన్‌కు 2.26 లక్షలు, సెప్టెంబరులో 2.10 లక్షల ఇళ్లకు కూడా గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటాయి. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే దీనిపై కార్యాచరణ చేపడతాం. 2029లోగా పేదలందరికీ ఇళ్లు కట్టించటంతో పాటు ఉచితంగా ఇంటి స్థలాలు కూడా ఇస్తాం" అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వ్యవసాయంలో యాంత్రీకరణతో పాటు ఏఐ సేవలు**

"అగ్రిటెక్‌తో పాటు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. జాతీయ స్థూల ఉత్పత్తిలో 10 శాతం మేర వ్యవసాయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంట్రిబ్యూట్ చేస్తోంది. రైతు సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది. రైతులకు ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్‌కు బడ్జెట్ కేటాయింపులు భారీగా చేశాం. రాష్ట్రంలో 22.5 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి. ఈ ఏడాది 69 వేల కొత్త కనెక్షన్లు ఇచ్చాం. 2025-26లో ఉచిత విద్యుత్ కోసం రూ.13,722 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకు 3 విడతల్లో రూ.20,000 ఆర్థిక సాయాన్ని ఇస్తామని ఎన్నికల ముందు చెప్పాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చింది. ఇప్పుడు రాష్ట్ర వాటాగా రూ.14,000, కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలుపుకుని రూ.20 వేలు ఇస్తున్నాం. 47 లక్షల మంది రైతులకు 2 విడతల్లో రూ.6,309 కోట్లు రైతులకు అందించాం. రూ.310 కోట్లు పంట నష్టం సొమ్మును చెల్లించాం. ధాన్యం కొనుగోళ్లల్లోనూ పారదర్శకత పాటిస్తూ 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నాం. రూ.10,816 కోట్ల మేర రైతులకు నేరుగా చెల్లించాం. గత ప్రభుత్వం రైతులకు పెట్టిన బకాయిలు రూ.1,670 కోట్లు మేమే చెల్లించాం. వ్యవసాయ యాంత్రీకరణతో పాటు ఏఐ ఆధారిత సేవలు రైతులకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని సీఎం వెల్లడించారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులు**

"ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రానికి రూ.14,230 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 8,168 గ్రామాల్లో 15 లక్షల మంది ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 50 లక్షల ఎకరాలకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. రాయలసీమను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం 400 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు వస్తున్నాయి. దాన్ని 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధికి రూ.30 వేల కోట్లతో క్లస్టర్ ప్రణాళిక చేపట్టామని, ప్రైవేటు రంగంలో వచ్చే పెట్టుబడులతో కలిపి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. ఆక్వా రంగానికి యూనిట్‌కు రూ.1.50 విద్యుత్ అందిస్తూ ఏపీని ఆక్వా కల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. ఏలూరులో ప్రపంచంలోనే అతిపెద్ద కోకో సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. నీటి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలతో అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు 6.67 మీటర్లు పెరుగుదల కనిపించింది. రాష్ట్రంలో సగటు 7.31 మీటర్లు మేర భూగర్భ జలాలు ఉన్నాయి. భూ గర్భ జలాలు పెరగడంతో రూ.95 కోట్ల విద్యుత్ ఆదా అయ్యింది. 20 వేల హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణ కూడా జరిగింది. రూ.1,634 కోట్ల జీఎస్డీపీ వృద్ధి చెందింది. ఈ యజ్ఞంలో సాగునీటి సంఘాలు కూడా భాగస్వాములు కావాలి. రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలుస్తాం. కౌలు రైతులను కూడా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### ఆంధ్రప్రదేశ్‌కు మరో కీలక సంస్థ..

## శ్రీసిటీలో ఏర్పాటు

ఉద్యోగాలు కల్పించనున్నారు. 2026 అక్టోబర్ నుంచి సంస్థ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు సీఈవో శాన్‌స్టాక్ తెలిపారు. అధునాతన జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ ప్లాంట్‌లో వినియోగిస్తామని ప్రొటీరియల్ సంస్థ తెలిపింది. తొలిదశలో ఏడాదికి 30వేల టన్నుల సామర్థ్యంతో ఇది పనిచేయనుంది. ప్లాంట్‌లో పనిచేసేందుకు స్థానిక యువతకు ఎక్కువ అవకాశం కల్పిస్తామని పేర్కొంది. దీనికి అనుగుణంగా పలువురిని ఎంపిక చేసి వారికి జపాన్‌లో శిక్షణ ఇస్తామని వెల్లడించింది.

### వివేకా హత్య.. రెండేళ్ల తర్వాత

## మరోసారి సీబీఐ విచారణ

హాజరు కాగా.. కిరణ్ యాదవ్ సాయంత్రం 4 గంటలకు విచారణకు రానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సుప్రీం కోర్టు సూచనల మేరకు కిరణ్ యాదవ్- అర్జున్‌రెడ్డి మధ్య జరిగిన కాల్ డేటాపై సీబీఐ విచారణ చేయనుంది. వివేకా హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటలకే అర్జున్ రెడ్డికి కిరణ్ యాదవ్ వాట్సాప్ కాల్ చేశాడు. వీరిద్దరి ఫోన్ సంభాషణపై సీబీఐ అధికారులు విచారణ చేయనున్నారు. ఈ నెల 20న హైదరాబాద్‌లో వీరిద్దర్నీ సీబీఐ అధికారులు ప్రశ్నించారు.

### తల్లిదండ్రులకు ఆయేషా మీరా

## అవశేషాల అప్పగింత

చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దేవుడే దోషులను కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నట్లు చెప్పారు.

### ద్వైపాక్షికంలో

## సరికొత్త శకం

జరిపారు. అమెరికా-ఇరాన్ ప్రతిష్టంభన కూడా వారి చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. మోదీ-నెతన్యాహు భేటీ అనంతరం- వాణిజ్యం, వ్యవసాయం, విద్య, ఇంధనం, సైబర్‌స్పేస్, డిజిటల్ చెల్లింపులు తదితర రంగాల్లో ఢిల్లీ-టెల్‌అవీవ్ మొత్తం 17 కీలక ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. సాంకేతికతల బదిలీ ఫ్రేమ్‌వర్క్ ద్వారా మిలిటరీ హార్డ్‌వేర్ సంయుక్త అభివృద్ధి, ఉత్పత్తి చేపడుతూ.. తమ మధ్య ఇప్పటికే ఉన్న సన్నిహిత రక్షణ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని నిర్ణయించుకున్నాయి.

**భవిష్యత్ సాంకేతికతల కోసం భాగస్వామ్యం**

కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటమ్, కీలక ఖనిజాల రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు భారత్-ఇజ్రాయెల్ కీలక, భవిష్యత్ సాంకేతికతల భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుంటున్నట్లు మోదీ ప్రకటించారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ వినియోగానికి ఒప్పందం కుదిరిందన్నారు. పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వంతో భారత భద్రతా ప్రయోజనాలు నేరుగా ముడిపడి ఉన్నాయని.. నెతన్యాహుతో భేటీ అనంతరం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మోదీ పేర్కొన్నారు. సంఘర్షణలకు మానవాళి బలిపశువుగా మారకూడదంటూ, గాజా శాంతి ప్రణాళికకు భారత మద్దతును పునరుద్ఘాటించారు. ఉగ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదన్నారు. ప్రధానుల చర్చల అనంతరం ఇరు దేశాలు ఉమ్మడి ప్రకటనను కూడా విడుదల చేశాయి.

**భారత్‌లో పెట్టుబడులు పెట్టండి**

ఏఐ, ఆరోగ్య సేవలు, వ్యవసాయం వంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ జెరూసలెంలో ఏర్పాటుచేసిన ఇన్నొవేషన్ ఎగ్జిబిషన్‌ను మోదీ సందర్శించారు. ఆయా ఆవిష్కరణలను చూసి ముగ్ధులయ్యారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఇజ్రాయెలీ టెక్నాలజీ కంపెనీలకు ఆయన పిలుపునిచ్చారు.

**ఇజ్రాయెల్ అధ్యక్షుడితో భేటీ**

ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్‌తో మోదీ భేటీ అయ్యారు. విద్య, స్టార్టప్‌లు, నవకల్పనలు, సాంకేతికతలు, అనుసంధానం తదితర రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత పెంచుకోవడంపై చర్చించారు. ద్వైపాక్షిక మైత్రికి చిహ్నంగా మోదీ, హెర్జోగ్ ఓక్ చెట్టును నాటారు. భారత పర్యటనకు రావాలంటూ ఇజ్రాయెల్ అధ్యక్షుణ్ని భారత ప్రధాని ఆహ్వానించారు. భారత సంతతికి చెందిన పలువురు యూదు ప్రముఖులు జెరూసలెంలో మోదీతో సమావేశమయ్యారు. ప్రధానిని కలిసినవారిలో రికీ షాహీ, ఇసాక్ థాంగ్జన్ తదితరులు ఉన్నారు. 2023 నాటి లెక్కల ప్రకారం- ఇజ్రాయెల్‌లో భారత సంతతి యూదుల సంఖ్య దాదాపు 85 వేలు. గూఢచర్యం నేపథ్యంలో రూపొందించిన ఇజ్రాయెలీ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ 'ఫౌదా' తారాగణంతో మోదీ కొద్దిసేపు ముచ్చటించారు. వారితో తీసుకున్న సెల్ఫీని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఇజ్రాయెల్ పర్యటనను ముగించుకొని గురువారమే మోదీ స్వదేశానికి బయలుదేరి వచ్చారు.

**యాద్ వశెమ్ స్మారకం వద్ద నివాళులు**

జెరూసలెంలో ప్రపంచ హోలోకాస్ట్ (యూదులపై నాజీల మారణహోమం) స్మారక కేంద్రమైన యాద్ వశెమ్ దగ్గర పుష్పగుచ్ఛం ఉంచి నమస్కారం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఉన్నారు. జెరూసలెంలోని యాద్ వశెమ్ స్మారకాన్ని నెతన్యాహుతో కలిసి మోదీ సందర్శించారు. యూదులపై నాజీల మారణహోమం(హోలోకాస్ట్)లో మృతులకు పుష్పాంజలి ఘటించారు. హోలోకాస్ట్‌లో మరణించినవారి పేర్లు ఉండే హాల్ ఆఫ్ నేమ్స్‌ను కూడా సందర్శించారు. తన సతీమణి సారా బంధువుల పేర్లు అందులో ఉండటాన్ని మోదీకి నెతన్యాహు చూపించారు. మోదీ యాద్ వశెమ్‌ను సందర్శించడం ఇది రెండోసారి.

## డీఎంకేలో చేరిన పన్నీర్ సెల్వం..

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం చెన్నైలోని పార్టీ కార్యాలయంలో.. స్టాలిన్ సమక్షంలో సెల్వం, ఆయన కుమారుడు, మాజీ ఎంపీ రవీంద్రనాథ్‌తో పాటు ఎమ్మెల్యే అయ్యప్పన్ తదితరులు కూడా డీఎంకే కండువా కప్పుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓపీఎస్ తన సొంత నియోజకవర్గమైన తేనిలోని బోడి మెట్టు నుంచి డీఎంకే తరఫు పోటీ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సెల్వం చేరిక డీఎంకేకు ఉపయోగపడనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దివంగత మాజీ సీఎం జయలలితకు విధేయుడైన పన్నీర్ సెల్వం.. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామితో రాజకీయ విరోధం నేపథ్యంలో.. సెల్వం, ఆయన అనుచరులు 2022లో పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత ఎన్డీయేతో కూడా సంబంధాలు తెంచుకున్న ఆయన.. తాజాగా డీఎంకేతో చేతులు కలిపారు.

## ఉత్తరాంధ్ర 'సుజల స్రవంతి'కి రూ.600 కోట్లు

విశాఖపట్నం జిల్లాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఆయన స్పష్టం చేశారు. 63.20 టిఎంసిల నీటితో 8లక్షల ఎకరాలకు సాగు నీరు, 30లక్షల మంది ప్రజలకు తాగు నీటితో పాటు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు నీరందించేలా సుజల స్రవంతికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకంను ఫేజ్-1లో 2022 కోట్లు, ఫేజ్-2లో 4210 కోట్లతో పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం పనులను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకువెళుతోందన్నారు. ఉత్తరాంధ్ర సస్యశ్యామలం అవ్వాలంటే పోలవరం ఎడమ ప్రధాన కాలువ కీలక మైనదిగా ఆయన చెప్పారు. ఇంత కీలకమైన ఎడమ కాలువ పనులకు 2014-19 లో తెదేపా ప్రభుత్వం చేసిన పనులు తప్ప, గత 5ఏళ్ళ వైసిపీ పాలనలో ఒక్కరూపాయి ఖర్చు గానీ, తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదని రామానాయుడు విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో 63 కోట్లు మాత్రమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 1209 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. 2026 జూన్ నాటికి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అనకాపల్లి వరకు నీళ్ళు తీసుకెళ్ళేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు.

### సభను అడ్డుకోవడం

## ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

## ఢిల్లీ మద్యం కేసులో ఊరట

కన్నీటిపర్యంతమయ్యారు. అధికారం కోసం ప్రభుత్వాలను కూల్చవద్దని ఈసందర్భంగా ప్రధాని మోదీని కోరారు. 'ఈ రోజు మద్యం కేసులో నిందితులందరినీ కోర్టు విడుదల చేసింది. ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది. భారత న్యాయవ్యవస్థపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కలిసి ఆప్‌ను అంతం చేయడానికి.. పెద్ద రాజకీయ కుట్రే పన్నారు. మా పార్టీలోని ఐదుగురు కీలక నేతలను జైల్లో పెట్టారు. సీఎంగా ఉన్న నన్ను కూడా జైలులో పెట్టారు. నేను అవినీతిపరుడిని కాదు. ఇప్పుడు కోర్టు కూడా అదే పేర్కొంది' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో భావోద్వేగంతో ఆయన కన్నీళ్లు పెట్టుకోగా.. పక్కనే ఉన్న సిసోదియా కేజ్రీవాల్‌ను ఓదార్చారు. మద్యం కుంభకోణం కేసులో కోర్టు తీర్పుపై సిసోదియా హర్షం వ్యక్తంచేశారు. ఎప్పటికీ సత్యమే గెలుస్తుందన్నారు. తనను, కేజ్రీవాల్‌ని అవినీతిపరులని నిరూపించేందుకు భాజపా, వారి నేతృత్వంలోని సంస్థలు అనేక ప్రయత్నాలు చేశాయని ఆరోపించారు. తాజాగా తమ నిజాయతీ నిరూపితమైందన్నారు. ఇదిలాఉండగా.. కోర్టు తీర్పుపై కేజ్రీవాల్ కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఆయనను నివాసంలోకి ఆహ్వానిస్తూ భావోద్వేగానికి గురయ్యారు.

### రాష్ట్ర సంస్కృతి ప్రతిబింబించేలా

## 'నంది నాటకోత్సవాలు' నిర్వహించాలి

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రతిష్టను చాటి చెప్పే నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు, టీవీ, థియేటర్ అవార్డులు మరియు కందుకూరి పురస్కారాలను త్వరలోనే నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జ్యూరీ ఏర్పాటు, వేదికలు, తేదీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించేలా నూతన ఫిల్మ్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో షూటింగ్ జరుపుకునే చిత్రాలలో ఆయా పర్యాటక ప్రాంతాల పేర్లను తెరపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ-రికార్డింగ్ స్టూడియోల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక డేటా బ్యాంక్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు విషయమై ఇప్పటికే పలు దఫాలు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించగా వారు సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ అధికారులకు వెల్లడించారు. యానిమేషన్, డిజిటల్ మీడియా, ఓటీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకుని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఇందుకోసం త్వరలోనే రాష్ట్ర స్థాయిలో ఒక భారీ వర్క్‌షాప్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు ఎఫ్డిసి ద్వారా ఫిల్మ్స్ రూపొందించాలని అధికారులను మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎఫ్ డిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, మేనేజర్ చల్లా శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### కన్న బిడ్డల్లా హాస్టళ్ల

## విద్యార్థులను ఆదరించండి

డయేరియా కలకలకం నేపథ్యంలో మంత్రి సవిత శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విభిన్నమైన వాతావరణ పరిస్థితులున్నాయన్నారు. వర్షాలు, చలి, వేడి...ఇలా భిన్నమైన వాతావరణ పరిస్థితులతో విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే ప్రమాదముందన్నారు. టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కావడంతో, విద్యార్థులను కనిపెట్టుకుని ఉండాలన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో తరుచూ వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించినా, తక్షణమే వారిని సమీప ప్రభుత్వాసుపత్రులకు తరలించాలన్నారు. బయట ఆహారాన్ని హాస్టళ్లలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దన్నారు. కన్నబిడ్డల్లా హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులను ఆదరించాలని డీబీసీడబ్ల్యూవోలు, వార్డెలకు మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని, అటువారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

**శ్రీకాకుళం బీసీ హాస్టల్‌లో డయేరియా కలకలంపై ఆరా**

శ్రీకాకుళం రేళ్ల బీసీ హాస్టల్ లో విద్యార్థులకు డయేరియా సోకడంపై మంత్రి సవిత ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి డీబీసీడబ్ల్యూవో అనురాధ, డీఎంహెచ్వో అనితను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నలుగురు విద్యార్థులూ కోలుకున్నారని, వారిలో ముగ్గురిని ఇప్పటికే డిశ్చార్జి చేశారని డీబీసీడబ్ల్యూవో అనురాధ మంత్రికి వివరించారు. మరో విద్యార్థి కూడా కోలుకున్నాడన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ...రేళ్ల బీసీ హాస్టల్ లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. హాస్టల్ లో మిగిలిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తాజా ఆహారం, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలన్నారు. బీసీ హాస్టల్‌లో నీరు నిల్వ ఉండనీయొద్దని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాన్ని కూల్చేశాం

ఆ దేశ భద్రతా దళాలను ఉటంకిస్తూ అక్కడి మీడియా తెలిపింది. పాక్‌కు చెందిన ఓ యుద్ధ విమానం కాలిపోతున్న దృశ్యాలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మరోవైపు.. అఫ్గాన్ దళాలకు దీటుగా తమ సైన్యం స్పందిస్తోందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. దురాక్రమణలను అణిచివేసే సామర్థ్యం తమ సైన్యానికి ఉందన్నారు.

**భారత్‌పై నిందలు వేసిన ఖవాజా..**

ఓవైపు సరిహద్దుల్లో దాడులు కొనసాగుతుండగా.. పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్ లక్ష్యంగా నోరుపారేసుకున్నారు. అఫ్గాన్ భారతదేశంలో ఓ కాలనీగా మారిపోయిందని ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. తాలిబన్లు ప్రపంచంలోని ఉగ్రవాదులందరినీ సమీకరించి ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారని ఆరోపించారు. స్నేహపూర్వక మార్గాలతో ఇరుదేశాల మధ్య స్థిరత్వాన్ని తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నామన్నారు. కానీ ఆ దేశం భారత ప్రతినిధిగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు. పాక్‌పై జరుగుతున్న దాడులకు తమ దళాలు దీటుగా స్పందిస్తున్నాయన్నారు.

## రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నను అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు

నిర్మించనున్న సీసీ మరియు బిటి రహదారి పనులకు రూ 4.00 కోట్లు, రావిచెర్ల - కొత్త ఈదర ఆర్ అండ్ బి రహదారి పనులకు, కొత్త ఈదరలో రూ 36 లక్షలు వ్యయంతో నిర్మించనున్న ఆయుష్మాన్ హెల్త్ వెల్‌నెస్ సెంటరు పలు అభివృద్ధి పనులకు మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలకు లోను కాకుండా, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా రహదారులు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో పండించిన పంటలకు రైతులు తమకు నచ్చిన రైసు మిల్లుకు తోలుకునే స్వేచ్ఛను ఇచ్చి గిట్టుబాటు ధరను కల్పించి 48 గంటల్లో సొమ్ములను రైతులు ఖాతాలో జమ చేస్తున్నామని తెలిపారు. మా హయాంలో ఒక హెక్టారుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 20 వేల రూపాయలు ఉంటే గత ప్రభుత్వం రూ 16 వేలకు రూపాయలకు తగ్గించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక హెక్టరుకు ఇన్పుట్ సబ్సిడీ రూ 25 వేల రూపాయలకు పెంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు బకాయిలు పెట్టిన రూ 1650 కోట్ల రూపాయలను, ప్రజా ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేక పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# వైసీపీకి చావో రేవో - లైట్ తీసుకుంటే?

ఏపీలో విపక్షంలో వైసీపీ ఉంది. ఎన్నడూ లేని విధంగా కేవలం 11 సీట్లకే ఆ పార్టీ పరిమితం అయిపోయింది. ఏముందిలే మూడేళ్ళ పాటు కళ్ళు మూసుకుంటే ప్రతిపక్షంలో నుంచి అధికార పక్షం వైపు రావచ్చు అని గత ట్రాక్ రికార్డుని చూసి వైసీపీ పెద్దలు నిబ్బర పడవచ్చు. కానీ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని అంటున్నారు. దానికి అనేక ఉదాహరణలు కళ్ళ ముందు ఉన్నాయి అని చెబుతున్నారు. తమిళనాడులో ఒకసారి డీఎంకే గెలిస్తే మరోసారి అన్నా డీఎంకే గెలిచేది. అయితే 2006లో డీఎంకే గెలిచిన తరువాత 2011లో అన్నా డీఎంకే గెలిచింది. ఆ ప్రకారం చూస్తే 2016లో డీఎంకే రావాల్సి ఉంది. కానీ జనాలు మాత్రం మరోసారి జయలలిత నాయకత్వానికే పట్టం కట్టారు. అలా అంతకు ముందున్న ట్రాక్ రికార్డుని బ్రేక్ చేశారు. దాంతో డీఎంకే పదేళ్ళ పాటు అధికారం కోసం వేచి ఉండాల్సి వచ్చింది.

**ఎన్డీయే వరస విజయాలు :** ఇక ఒక్కసారి దేశంలో చూసుకుంటే ఎన్డీయే వరస విజయాలు సాధిస్తోంది. బీహార్ లో నితీష్ కుమార్ అలా ఎన్డీయే భాగస్వామిగా వరుసగా రెండోసారి అధికారంలోకి 2025 ఎన్నికల్లో వచ్చారు. హర్యానాలో బీజేపీ 2019లో గెలిచింది. 2024 లో వరసగా రెండోసారి ఆ పార్టీనే జనాలు ఎన్నుకున్నారు. ఇదే సీన్ మహారాష్ట్రలో రిపీట్ అయింది. 2019లో గెలిచిన బీజేపీ మిత్రుల కూటమి 2024లో మళ్ళీ గెలిచి చూపించింది. ఈ ట్రెండ్ అనేక చోట్ల సాగుతోంది. ముఖ్యంగా చూస్తే ఎన్డీయేతో కలిసిన మిత్రులకు విజయాలు వరసగా దక్కుతున్నాయి.

**ఏపీలో కూటమి పటిష్టంగా :** ఏపీలో చూస్తే కూటమి పటిష్టంగా ఉంది. టీడీపీ నాలుగున్నర దశాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పార్టీ సంస్థాగతంగా చూస్తే దేశంలో ఏ పార్టీ లేని విధంగా బలంగా ఉంది. చంద్రబాబు రాజకీయ వ్యూహాలు ఆయన చాతుర్యం అందరికీ తెలిసిందే. విపక్షం నుంచి అధికార పక్షం వైపు ఆయన ఎలా దూసుకుని వచ్చారో తెలిసిందే. అధికారంలో ఉన్న బాబు ఇంకా బలవంతుడని అంటారు. ఆయనని ఢీ కొట్టడం అంటే బహు కష్టమన్న భావన ఉంది. ఇక పవన్ కళ్యాణ్ సినీ గ్లామర్ తో పాటు బలమైన సామాజిక వర్గం వెన్నుదన్నుగా ఉంది. అలాగే బీజేపీ వైపు ఉన్న వర్గాలు ఉండనే ఉన్నాయి. మోడీ ఇమేజ్ బాగా వర్కౌట్ అవుతుంది. ఈ నేపథ్యంలో కూటమిని 2029 ఎన్నికల్లో ఢీ కొట్టాలీ అంటే వైసీపీ పూర్తి స్థాయిలో తన బలాలను ప్రదర్శించాల్సి ఉంది అని అంటున్నారు.

**అతి ధీమాతో అయితే :** ఇక వైసీపీ అధినాయకత్వం 2014, 2019, 2024 ఫలితాలను మాత్రమే చూస్తోంది. కానీ ప్రతీ ఎన్నికకూ ఒక ప్రత్యేకత ఉంటుంది. అంతే కాదు కొత్త ఓటర్లు వస్తారు. రాజకీయ సామాజిక ఆర్థిక పరిస్థితులు మారుతాయి. దాంతో ఏ ఎన్నికకు ఆ ఎన్నిక అన్నట్లుగానే పోరాడాల్సి ఉంటుంది. ఏపీలో చూస్తే టీడీపీ కూటమి వైసీపీ అంటున్న సంక్షేమాన్ని అందిపుచ్చుకుంది. తన బ్రాండ్ అయిన అభివృద్ధిని కూడా తోడుగా చేసుకుంది. అలాగే ప్రతీ అంశం మీద కూటమికి ఒక స్పష్టమైన విజన్ ఉంది. అదే వైసీపీ అయితే ఇప్పటిదాకా నమ్ముకుంటున్నది కూటమి పట్ల వచ్చే వ్యతిరేకతను మాత్రమే అని అంటున్నారు. కచ్చితంగా వచ్చేసారి తమకే జనాలు ఓటు చేస్తారు అని అతి ధీమాతో ఉన్నారని అంటున్నారు.

**వాస్తవిక దృక్పథంతో :** ఈసారి ఎన్నికలు వైసీపీకి చావో రేవో అన్నట్లుగానే ఉంటాయి. ఎందుకంటే ఒక ప్రాంతీయ పార్టీగా వైసీపీ ఈసారి ఎన్నికల్లో గెలుపు పిలుపే వినాలి. ఓటమి సంభవిస్తే మాత్రం అది ఆ పార్టీకే అతి పెద్ద ముప్పుగా మారుతుంది. వైసీపీ వరసగా రెండు సార్లు ఓడితే మాత్రం అది పార్టీ ఉనికికే ముప్పుగా మారుతుంది. అందువల్ల వైసీపీకి నో ఆప్షన్. గెలుపు అన్నది ఆ పార్టీ అజెండాగా మారాలి. అది జరగాలి అంటే దేన్నీ లైట్ తీసుకోకూడని అంటున్నారు. రాజధాని విషయంలో కాని అభివృద్ధి అజెండా విషయంలో కానీ వైసీపీ తనదైన విజన్ ని విస్పష్టంగా ఆవిష్కరించాలి. కథ అయితే సాగదు : కూటమి చేయలేనిది ఏదో తాను చేస్తాను అని జనాలను ఒప్పించాలి మెప్పించాలి. ఏపీ ప్రజలు కచ్చితంగా అభివృద్ధిని కోరుకుంటున్నారు. కేవలం సంక్షేమ పథకాలతోనే కథ అయితే సాగదు అన్నది వైసీపీ గుర్తించి ఏపీ నవ శకం మీద తనదైన బ్లూ ప్రింట్ ని రెడీ చేసుకోవాలి. అవసరమైతే మేధావులతో చర్చించాలి. దానిని జనం ముందు చర్చకు పెట్టాలి. అలాగే దూరమైన వర్గాలను దగ్గరకు చేర్చుకోవడానికి తగిన వ్యూహాలను సిద్ధం చేసుకోవాలని అంటున్నారు. అన్నింటికీ ఒకటే మాత్ర అదే పాదయాత్ర అన్నట్లుగా వైసీపీ ఆలోచిస్తే మాత్రం ఇబ్బంది అవుతుందని అన్న విశ్లేషణలు ఉన్నాయని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




మోసం కేసుల్లో నిందితుడు

# ఎద్దుల అనిల్‌కుమార్‌రెడ్డి అరెస్ట్


### దుబాయ్ నుంచి భారత్‌కు రప్పించిన సీబీఐ
### హైదరాబాద్ విమానాశ్రయంలో ఏపీ పోలీసులకు అప్పగింత



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీలో నమోదైన పలు కీలక కేసుల్లో నిందితుడు ఎద్దుల అనిల్‌కుమార్‌రెడ్డిని సీబీఐ ఎట్టకేలకు భారత్‌కు రప్పించింది. సీబీఐలోని ఇంటర్నేషనల్ పోలీస్ కో ఆపరేషన్ యూనిట్ (ఐపీసీయూ), విదేశీ వ్యవహారాలశాఖ, అబుధాబి నేషనల్ సెంట్రల్ బ్యూరో (ఎన్‌సీబీ-అబుధాబి) సహకారంతో ఈ ప్రక్రియ పూర్తి చేసింది. దుబాయ్ పోలీసులు.. అనిల్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి తీసుకొచ్చి గురువారం సీబీఐకి అప్పగించగా వారు ఏపీ పోలీసుల కస్టడీకి ఇచ్చారు. మోసం, నేరపూరిత విశ్వాస ఘాతుకం, బెదిరింపులు తదితర అభియోగాలకు సంబంధించి నిందితుడిపై రాష్ట్రంలో పలు కేసులున్నాయి. వాటి నుంచి తప్పించుకోవడానికి 2022లో ఆయన విదేశాలకు పారిపోయారు. దీంతో ఏపీ పోలీసుల అభ్యర్థన మేరకు అనిల్‌కుమార్ రెడ్డిపై 2022 సెప్టెంబరు 5న ఇంటర్‌పోల్ ద్వారా సీబీఐ రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసింది.

ప్రేమ వివాహం..

# యువకుడిని హతమార్చిన యువతి సోదరులు



**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దారుణం జరిగింది. సోదరిని ప్రేమ వివాహం చేసుకున్న వ్యక్తిని ఆమె సోదరులు హతమార్చారు. శుక్రవారం రాత్రి మండపేట మండలం ద్వారపూడి శివారు వేములపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేములపల్లికి చెందిన పీవీవీ సూర్యప్రకాశరావు (41) స్థానికంగా వస్త్ర వ్యాపారం నిర్వహిస్తున్నారు. మేడపాడు గ్రామానికి చెందిన అయినవిల్లి సంధ్య ప్రస్తుతం రాయవరంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్నారు. సంధ్య, సూర్యప్రకాశ్ క్లాస్‌మేట్స్. గతకొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వేర్వేరు కులాలు కావడంతో సంధ్య కుటుంసభ్యులకు అది ఇష్టం లేదు. ఈ క్రమంలో గురువారం ఉదయం అన్నవరంలో వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. అనంతరం సంధ్యను తీసుకుని సూర్యప్రకాశ్ తన ఇంటికి వెళ్లారు. పెళ్లి విషయం తెలుసుకున్న సంధ్య సోదరులు చంద్రపాల్, గిరిబాబు.. గురువారం అర్ధరాత్రి సూర్యప్రకాశ్ ఇంటికి వెళ్లి ఆయనపై దాడి చేశారు. ఇద్దరూ కలిసి బండరాయితో ముఖంపై దాడి చేశారు. తీవ్రగాయాలతో సూర్యప్రకాశ్ అక్కడికక్కడే మృతిచెందారు. గమనించిన స్థానికులు నిందితులకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అనంతరం ఘటనాస్థలాన్ని మండపేట రూరల్ సీఐ, ఎస్సై పరిశీలించారు. నిందితులు చంద్రపాల్, గిరిబాబును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# లొంగిపోతానన్న కమాండర్‌ను హత్య చేసిన మావోయిస్టు నాయకుడు

**భువనేశ్వర్, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీసుల ముందు లొంగిపోవడానికి సిద్ధపడిన మావోయిస్టు కమాండర్‌ను అతడి నాయకుడు హత్య చేసినట్లు ఒడిశా అధికారులు తెలిపారు. కంధమాల్ జిల్లా ఎస్పీ హరీష్ తెలిపిన ప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాకు చెందిన అన్వేష్ అలియాస్ రేణు మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యుడిగా, కలహండి-కంధమాల్-బౌధ్-నయాగఢ్ (కేకేబీఎన్) డివిజన్ ప్లటూన్ కమాండర్‌గా ఉండేవాడు. కొద్ది నెలల క్రితం తన క్యాడర్‌తో కలిసి ఒడిశా పోలీసుల ముందు లొంగిపోవడానికి అన్వేష్ ప్రయత్నాలు ప్రారంభించాడు. ఇది అతడి నాయకుడు, రాష్ట్ర జోనల్ కమిటీ సభ్యుడు సుక్రు, అనుచరులు సిలా, జగేష్‌లకు నచ్చలేదు. దీంతో గత నెల 29న అన్వేష్‌ను వారందరూ కలిసి హత్య చేసినట్లు ఎస్పీ హరీష్ తెలిపారు.

# స్వీట్ షాప్ వ్యర్థాలతో కల్తీ నెయ్యి

### 20 కిలోలు స్వాధీనం చేసుకున్న అధికారులు





**ఆత్మకూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నంద్యాల జిల్లా ఆత్మకూరులో కల్తీ నెయ్యి కేంద్రంపై విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు చేశారు. కావేటిరాజు అనే వ్యక్తి వివిధ ప్రాంతాల్లోని పాలకోవా, మిఠాయిల కేంద్రాల్లో పదార్థాల తయారీ పూర్తయిన తర్వాత చివర్లో మిగిలిన గసి సేకరించేవాడు. దానికి పామాయిల్ కలిపి వేడి చేసి చివర్లో నెయ్యి ఫ్లేవర్ కలిపి నెయ్యిగా మార్చేవాడు. ఈ దందాపై సమాచారం రావడంతో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు, ఖాసీంవలి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పవన్ కిషోర్, ఆత్మకూరు సీఐ మహేశ్వర్‌రెడ్డి దాడులు జరిపారు. 20 కిలోల కల్తీ నెయ్యి, 4 కిలోల డస్ట్‌ను స్వాధీనం చేసుకుని, కావేటిరాజు, మరో వ్యక్తిని అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

# కారు - క్రేన్ ఢీ.. ముగ్గురి మృతి



**డోన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నంద్యాల జిల్లా డోన్ సమీపంలో బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. కారు, క్రేన్ ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కర్ణాటకకు చెందిన ప్రమోద్ తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళుతుండగా.. జగదూతి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న క్రేన్ ఢీ కొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జయింది. ఇందులో ప్రయాణిస్తున్న ఓ మహిళతోపాటు ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలపాలైన ప్రమోద్‌ను 108 వాహనంలో డోన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రాకేశ్, ఎస్సై మమత ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# సైబర్ మోసం కేసులో.. తెలంగాణ వ్యక్తి అరెస్ట్

**రాజ్‌కోట్, విశ్వం వాయిస్ న్యూస్ :** గుజరాత్‌లోని రాజ్‌కోట్ జిల్లాలో రూ.1,500 కోట్ల సైబర్ మోసం కేసులో మరో ముగ్గురు వ్యక్తులను అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో తెలంగాణకు చెందిన అదిలుద్దీన్ మహ్మద్, రాజ్‌కోట్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు గురువారం వెల్లడించారు. మ్యూల్ ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం, ఉపసంహరించుకోవడం వంటి మోసాలకు పాల్పడిన ఘటనల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ విజయ్ గుర్జార్ తెలిపారు.

# రోజూ ఒక నారింజ తింటే ఇన్ని లాభాలా,,? ఏయే రోగాలను నయం చేస్తుందో తెలిస్తే అవాక్కే,,!






రోజుకో యాపిల్ తింటే డాక్టర్‌తో పని ఉండదనే మాటలు మనం తరచూగా వింటూనే ఉంటాం. అలాగే రోజుకో నారింజ తింటే డిప్రెషన్‌కు దూరంగా ఉండొచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ మేరకు బయోమెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన అధ్యయనం వివరాలు వెల్లడిస్తున్నాయి. ఆరెంజ్ తినడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం 20 శాతం వరకు తగ్గుతుందని అధ్యయనం వెల్లడించింది. నారింజ పండ్లు మన పొట్టలో ఒక రకమైన బ్యాక్టీరియా పెరిగేలా చేస్తాయి. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోజుకో ఆరెంజ్ తినటం వల్ల కలిగే బెనిఫిట్స్ ఏంటో ఇక్కడ చూద్దాం... నారింజ తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. దీనిని రోజూ తీసుకోవడం వలన అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఆరెంజ్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఆరెంజ్ చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖంపై ముడతలు, నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. ఆరెంజ్ లోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఆరెంజ్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఆరెంజ్‌లో ఉండే సిట్రేట్, కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరెంజ్‌లో ఫైబర్ ఎక్కువ, కేలరీలు తక్కువ. అందుకే ఇవి తిన్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఆరెంజ్‌లోని కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ డి ఎముకలను స్ట్రాంగ్ చేస్తాయి. కీళ్లనొప్పులను దూరం చేస్తాయి. రోజుకో పండు తినటం వల్ల చర్మం కాంతివంతంగా మారుతంది. అంతేకాకుండా వృద్ధాప్యఛాయలు దూరమవుతాయి. ఆరెంజ్?లలోని ఫ్లేవనాయిడ్స్ బీపీని, కొలెస్ట్రాల్?ని కంట్రోల్ చేసి గుండె సమస్యలను దూరం చేస్తాయి. ఆరెంజ్‌లలోని విటమిన్ సి రోగనిరోధక శక్తినిపెంచి.. హెల్తీగా ఉండడంలో హెల్ప్ చేస్తుంది. కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ పుష్కలంగా ఉండే వీటిని తింటే బరువు కూడా కంట్రోల్ అవుతుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు పలు రకాల క్యాన్సర్లను దూరం చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇవి కేవలం అవగాహన కోసమే. నిపుణుల సహాయం తీసుకుంటే మంచిది. ఈ మేరకు బయోమెడ్ సెంట్రల్‌లో ప్రచురించిన అధ్యయనం వివరాలు వెల్లడిస్తున్నాయి. ఆరెంజ్ తినడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం 20 శాతం వరకు తగ్గుతుందని అధ్యయనం వెల్లడించింది. నారింజ పండ్లు మన పొట్టలో ఒక రకమైన బ్యాక్టీరియా పెరిగేలా చేస్తాయి. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం, 28 ఫిబ్రవరి 2026

www.viswamvoice.com




# నెత్తురోడిన తొలిరేయి.. ప్రాణం తీసిన 'పరువు'

**మండపేటలో దారుణం: కులాంతర వివాహం చేసుకున్నారని నవ వరుడి దారుణ హత్య... - పెళ్లైన కొద్ది గంటల్లోనే.. వధువు కళ్లెదుటే రాళ్లతో కొట్టి చంపిన కిరాతకులు...**

**డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్నా రక్షణ కరువు.. ఉలిక్కిపడ్డ ప్రశాంత మండపేట ప్రాంతం... - కుల పిచ్చి వదిలి, ప్రేమను ఆదరించాలి: 'విశ్వం వాయిస్' ప్రత్యేక కథనం...**

**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రశాంతతకు మారుపేరైన మండపేట ప్రాంతంలో నెత్తురు పారింది. కులం అడ్డుగోడలను ఛేదించి, జీవితాంతం ఒకటవ్వాలనుకున్న ఓ జంటపై 'పరువు' మహమ్మారి పగబట్టింది. ఇతర కులం వాడిని పెళ్లి చేసుకుందనే నెపంతో, కన్న చెల్లెలి భర్తను కిరాతకంగా హతమార్చారు ఆమె అన్నదమ్ములు. పెళ్లై ఇంటికి చేరుకున్న కొద్ది గంటల్లోనే వధువు కళ్లెదుటే ఈ దారుణం చోటుచేసుకోవడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

**ప్రేమకు కులమనే ఉరితాడు:**

మండపేట నియోజకవర్గం, ద్వారపూడి శివారు వేములపల్లికి చెందిన పోలిపల్లి సూర్యప్రకాశ్ (41), జెడ్. మేడపాడు గ్రామానికి చెందిన ఆయనవిల్లి సంధ్య (40) ఇద్దరూ ఒకే పాఠశాలలో చదువుకున్నారు. వీరి పరిచయం ప్రేమగా మారింది. సంధ్య ప్రస్తుతం రాయవరం డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే, వీరిద్దరి కులాలు వేరు కావడంతో వివాహానికి పెద్దలు అంగీకరించలేదు. వరుడు సూర్యప్రకాశ్ తెనుగు కులానికి చెందినవాడు కాగా, వధువు సంధ్య గౌడ కులానికి చెందినవారు. తాము గౌడ కులస్తులమని, తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవద్దని సంధ్య కుటుంబ సభ్యులు ఆమెను తీవ్రంగా హెచ్చరించారు. అయినా, తమ ప్రేమే గెలవాలని భావించిన ఈ జంట పెద్దలను ఎదిరించి ఈ నెల 26న అన్నవరం దేవస్థానంలో వివాహం చేసుకున్నారు. పెళ్లి అనంతరం రాత్రి వేములపల్లి ఎస్సీ పేట సమీపంలోని వరుడి సొంత ఇంటికి మోటార్ సైకిల్‌పై చేరుకున్నారు.

**కళ్లెదుటే ప్రాణం తీశారు:**

రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో, సంధ్య



అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా సూర్యప్రకాశ్ ఇంటిపై దాడికి దిగారు. విచక్షణారహితంగా రాళ్లతో దాడి చేసి సూర్యప్రకాశ్‌ను అతి కిరాతకంగా కొట్టి చంపారు. తన కళ్లెదుటే, ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి పెళ్లాడిన భర్త విగతజీవిగా పడిపోవడంతో ఆ నవ వధువు రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న వెంటనే మండపేట రూరల్ ఎస్సై వి. కిషోర్, సీఐ పి. దొరరాజు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ విద్యా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును



ముమ్మరం చేశారు.

**విశ్వం వాయిస్ ప్రత్యేక సందేశం**

**ప్రేమను ఆదరిద్దాం.. కుల జాడ్యాన్ని పారద్రోలుదాం**

సమాజం సాంకేతికంగా అంతరిక్షాన్ని తాకుతున్నా, మన ఆలోచనలు మాత్రం ఇంకా చీకటి యుగంలోనే మగ్గుతున్నాయి. కులాంతర వివాహం చేసుకోవడం ఎన్నటికీ నేరం కాదు, అది రాజ్యాంగం కల్పించిన హక్కు. మనిషి ప్రాణం కంటే కులం ఎన్నటికీ గొప్పది కాదు. ప్రేమకు కులం, మతం, అంతస్తుల భేదాలు ఉండవు. కులరహిత సమాజ నిర్మాణానికి పునాది వేస్తున్న కులాంతర జంటలను సమాజం ఆదరించాలి, ప్రోత్సహించాలి. కానీ 'పరువు' ముసుగులో కన్నవారే కాలయముళ్లుగా మారడం అత్యంత హేయమైన చర్య. రాయవరంలో ఒక బాధ్యతాయుతమైన డిప్యూటీ తహసీల్దార్ హోదాలో ఉన్న మహిళకు కూడా కుల రక్కసి నుండి రక్షణ కరువైందంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే ఇలాంటి పరువు హత్యల కట్టడికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలి. ప్రేమించుకున్న వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించే విశాల దృక్పథాన్ని సమాజం అలవర్చుకోవాలి.

**అధికారులకు 'విశ్వం వాయిస్' సూచనలు - ప్రభుత్వానికి విజ్ఞప్తి**

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు: ఈ కిరాతకానికి పాల్పడిన దోషులను తక్షణమే అరెస్ట్ చేసి, వారిపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. ఈ కేసు విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించి సత్వర న్యాయం జరిగేలా చూడాలి.

బాధితురాలికి భద్రత: కళ్లెదుటే భర్తను కోల్పోయి ఒంటరిగా, ప్రాణభయంతో ఉన్న బాధితురాలికి తక్షణమే 24 గంటల పోలీస్ భద్రత కల్పించాలి.

**ప్రత్యేక హెల్ప్‌లైన్:** కులాంతర వివాహాలు చేసుకునే జంటలకు రక్షణ కల్పించేందుకు జిల్లా స్థాయిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సెల్ మరియు హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలి.

**అవగాహన కార్యక్రమాలు:** పరువు హత్యలకు వ్యతిరేకంగా, కులాంతర వివాహాల ప్రాముఖ్యతపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

**ఆర్థిక సాయం:** బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి. తగిన ఆర్థిక నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# స్వర్ణాంధ్రలో ఘనంగా ప్రపంచ ఎన్జీవో దినోత్సవం

- నిజాయితీగా పనిచేసే ఎన్జీవోలుకు గుర్తింపు కరువు - ఎన్జీవోలు నిజమైన దేశ సేవకులు నిబద్ధతతో పని చేయాలి
- విశ్రాంత అదనపు ఎస్పి వి.గోపాలకృష్ణ - ఎన్జీవోల గుర్తింపు పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాం
- స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాజం కష్టంలో ఉన్నప్పుడు తక్షణమే ఆదుకునే యంత్రాంగమే స్వచ్ఛంద సేవా సంస్థలని విశ్రాంత అదనపు సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ వి.గోపాలకృష్ణ అన్నారు. లాభాపేక్ష లేకుండా సమాజనికి సేవలందిస్తున్న వారే నిజమైన దేశభక్తులని ఆయన ప్రశంసించారు. శుక్రవారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ప్రాంగణంలో జరిగిన ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం మరియు చర్చ గోష్టిలో గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సమాధి వేసానికి రావులపాలెం కు చెందిన అన్న మినిస్ట్రీస్ అధినేత ఐ కుమార్ అధ్యక్షత వహించారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాలలోని 36 స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఈ చర్చ గోష్టి లో పాల్గొన్నట్లు కార్యక్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రపంచ ఎన్జీవో డే ను స్వర్ణాంధ్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా మని ఎన్జీవోల మధ్య స్నేహపూర్వ వాతావరణం నెలకొల్పి అన్నిటినీ సమన్వయం చేయడం, ఒకరికొకరు పరస్పర సహకారం చేసుకోవడం, వెనకబడిన ఎన్జీవోలుని ప్రోత్స హించడం ఈ సమావేశ లక్ష్యమని రాంబాబు తెలిపారు. త్వరలోనే జిల్లాలో ఉన్న అన్ని ఎన్జీవోలతో సమన్వయం చేస్తూ పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటుకు కృషి చేస్తామని రాంబాబు అన్నారు. ఈ చర్చ గోస్ట్ లో మాట్లాడిన పళ్ళు ఎన్జీవోలు తమ సాధకబాధ కాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజ సేవకు నిరంతరం పాటుపడుతున్న స్వచ్ఛంద సేవకులకు ప్రభుత్వం సరైన గుర్తింపు ఇవ్వడం లేదని పలువురి ఎన్జీవోలు ఆవేదన వ్యక్తం చేశారు .ఆర్థికంగా బలమైన వర్గం, రాజకీయ పలుకుబడి ఉన్నవారు, అధికారులను ఆకట్టుకునే వారికే అవార్డులు రివార్డులు అందిస్తూ నిజమైన స్వచ్ఛంద సేవకులను నిర్లక్ష్యం చేయడం పట్ల సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. దశాబ్దాల తరబడి సేవారంగంలో ఉన్న వారి నీ తగురీతిలో గుర్తించాలని పలువురు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో ఎన్జీవోల పనితీరు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం గురించి చర్చించారు. రాబోయే పుష్కరాల నాటికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఎన్జీవోలన్నిటిని ఒకే తాటి మీదకు తీసుకువచ్చి ఒక పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. అలాగే ఎన్జీవోస్ డైరెక్టర్ని ముద్రించాలని సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చింత నాగ గౌరి శంకర్ ప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఎన్జీవోల సంక్షేమం కోసం నిర్వహణకు సంబంధించి పలు తీర్మానాలు సమావేశం ఆమోదించింది. త్వరలోనే జిల్లా అధికారులు కలిసి ఎన్జీవోల సమస్యలపై వినతి పత్రం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరినీ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున రాంబాబు అతిథులు చేతుల మీదుగా దుస్సాలులతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు .ఈ కార్యక్రమంలో అనూప్ కుమార్ జైన్ ,జహంగీర్, మద్దాల అను, వరద నాగేశ్వరరావు, కె వరలక్ష్మి, బోడపాటి కాంతం, రాజు, అశోక్, అమీర్, వై.రవికుమార్, వి.కుమారి, సి హెచ్ సుజాత, సతీష్ ,కే.వీ.ఎల్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కోరుకొండ నరసన్న రథోత్సవం

**నరసన్న రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు - డిఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**





**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వైఖానస ఆగమ శాస్త్ర యుక్తంగా స్వామి అమ్మవార్లను పెండ్లికొడుకు, పెండ్లి కూతురుగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రథంపై ఆసీనపరిచి, మధ్యాహ్నం 1-54 నిమిషాలకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ రంగరాజ బట్ట, వేద పండితులు, అన్నవరం దేవస్థానం అధికారులు అశేష భక్తుల నరసన్న నామస్మరణలతో, భాజా భజంత్రీలు, శక్తి వేషధారణలు, గరగ నృత్యాలు, వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి రథోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా స్వామివారిని దర్శించుకుని రథోత్సవంలో పాల్గొన్నారు. ఉత్తర మండల డిఎస్పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో రథోత్సవంలో ఎటువంటి అసంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి కులాయి నీళ్లు..

# వృధాగా డ్రైనేజీ పాలేనా..!

**నిత్యం విపరీతమైన నీటి వృథా జరుగుతున్నా పట్టని అధికార యంత్రాంగం**

**తాత్కాలిక మరమ్మతులతోనే నెట్టుకొస్తున్న వైనం - శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల డిమాండ్**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రధానమంత్రి జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న "ఇంటింటికీ కుళాయి" పథకం పలు ప్రాంతాల్లో లక్ష్యానికి విరుద్ధంగా మారుతోంది. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో బస్టాండ్ ఎదురుగా గల మఠం వీధిలో కుళాయి పైపులైన్ లీకేజీల కారణంగా ప్రతిరోజూ భారీగా తాగునీరు వృథా అవుతోంది. ఇంటి ముందర అమర్చిన కుళాయిలు సైతం పాడవడంతో నిరంతరం త్రాగు నీరు భారీగా డ్రైనేజీ పాలవుతుంది. కాలువలో కలిసిపోతున్న ఈ నీరు చివరికి మురుగునీటితో కలిసిపోతున్నది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఈ సమస్యపై పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు కేవలం తాత్కాలిక మరమ్మతులు చేసి



చేతులు దులుపుకుంటున్నారని, రెండు రోజులకే మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకేజీ ఉన్న పైపులైన్లకు శాశ్వత పరిష్కారం కల్పించాలని, పాడయిన వీధి కుళాయిలను తొలగించి, వాటి స్థానంలో క్రొత్త కుళాయిలు ఏర్పాటు చేసి, వాటిని పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా పదే,పదే ఎదురవుతున్న సమస్యపై అధికారులు పట్టనట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనమని మరికొందరు ఆరోపిస్తూ, ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# నేడే పెన్షన్‌లు పంపిణీ చేయునున్న కూటమి ప్రభుత్వం

**మార్చి1 ఆదివారం సెలవు కారణంగా ఒక రోజు ముందుగానే చెల్లింపులు - లబ్ధిదారులకు అధికారుల పలు సూచనలు**

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మార్చి నెలకు సంబంధించిన సామాజిక భద్రతా పెన్షన్‌లను ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పంపిణీ చేయనుంది. సాధారణంగా ప్రతి నెల 1వ తేదీన అందించాల్సిన పెన్షన్‌లు, 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో నేడు ఫిబ్రవరి 28వ తేదీ శనివారం ఉదయం 7 గంటల నుంచే లబ్ధిదారులకు అందజేయబడతాయని అధికారులు వెల్లడించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు అధికారులు కూటమి నాయకుల ద్వారా పెన్షన్ పొందవచ్చని, పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఏదైనా కారణం చేత ఫిబ్రవరి 28న పెన్షన్ పొందలేని వారికి మార్చి 2వ తేదీ సోమవారం కూడా తీసుకునే అవకాశం కల్పించారన్నారు. లబ్ధిదారులు గుర్తింపు వివరాలు సిద్ధంగా




ఉంచుకోవాలని సూచించారు. పెన్షన్‌ల పంపిణీ ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట లభించనుండగా, ప్రభుత్వం సమయానికి సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల మండలంలోని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



### అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత

# వరాల వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం మండలం గంటి పెదపూడి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ దేవి భూదేవి సమేత వరాల వేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత అర్చక స్వాములు స్వామి వారికి అంకురార్పణ, వాస్తు పూజ, గ్రామోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహించనున్నారు. ఉదయం నుండి భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొంటున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ వారు భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు..

### నియోజకవర్గ అభివృద్ధి పనులకు

# నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు 2027 పుష్కరాల అభివృద్ధి పనులకు, నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం పేషీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కల్సుకున్నారు. 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని దేవాదాయశాఖ నుంచి దేవాలయాల అభివృద్ధికి, పుష్కరఘాట్ల అభివృద్ధికి, ఆర్అండ్ బి శాఖ నుంచి రహదారుల అభివృద్ధికి, పంచాయతీరాజ్ శాఖ నుంచి గ్రామీణ రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. జలవనరులశాఖ నుంచి పుష్కర ఘాట్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని విన్నవించారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

### పి.గన్నవరం నియోజవర్గంలో

# పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి




### శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ

**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పి.గన్నవరం నియోజవర్గ పర్యటగా అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ కోరారు శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం విశిష్టత మరియు ఆలయానికి సంబంధించి పార్కింగ్ గాని రెసిడెన్షియల్ లేవని తెలియజేశారు అలాగే ఆదురు బౌద్ధ స్తూపం వద్దకు బౌద్ధ భిక్షువులు పర్యటకులు ఎక్కువగా వస్తుంటారని అక్కడ ఏ విధమైన సదుపాయాలు లేవని కూడా తెలియజేశారు అలాగే పి గన్నవరం కాటన్ అక్విడేట్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని పర్యటకు శాఖ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన అసెంబ్లీలో ప్రసంగించారు.

# రూ.46 లక్షల రోడ్డు, డ్రెయిన్ పనులకు శ్రీకారం





### సర్పంచ్ నక్కా అరుణకుమారి భూమిపూజ

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అమలాపురం మండలం కామనగరువు పంచాయతీ పరిధిలోని వీఎస్ఆర్ కాలనీలో గ్రామాభివృద్ధికి మరొక ముందడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఇజీఎస్) నిధుల నుంచి రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న మేజర్ డ్రెయిన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ భూమిపూజ నిర్వహించారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో ఈ పనులు ప్రారంభమవుతున్నాయి. వీఎస్ఆర్ కాలనీలో వర్షాకాలంలో నీటి నిల్వ సమస్య తీవ్రంగా ఉండేది. డ్రెయిన్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్ల ముందు మురుగు నీరు నిల్వ ఉండటం, రాకపోకలకు ఇబ్బందులు కలగడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం వంటి సమస్యలు తరచుగా ఎదురయ్యేవి. ఈ సమస్యలను గుర్తించిన సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, సంబంధిత అధికారులతో చర్చించి నిధులను సమకూర్చి పనులను ఆమోదింపజేశారు. గ్రామ ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో ఆమె కృషి ప్రశంసనీయమని గ్రామస్తులు తెలిపారు. రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మేజర్ డ్రెయిన్ ద్వారా కాలనీలోని మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా శాశ్వత పారుదల వ్యవస్థ ఏర్పడనుంది. అదేవిధంగా సీసీ రోడ్డు నిర్మాణంతో కాలనీలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు సౌలభ్యం కలగనుంది. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తమ ప్రధాన ధ్యేయమని, ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ దశలవారీగా అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామం శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేలా డ్రెయినేజ్ వ్యవస్థను బలోపేతం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మెండు గంగాభవాని, 2వ వార్డు సభ్యురాలు జొన్నాడ పల్లాలమ్మ, 3వ వార్డు సభ్యుడు గుత్తుల నాగేంద్ర, వాసంశెట్టి చినబాబు, అనిశెట్టి శ్రీను, కొప్పిశెట్టి కుమార్ బాబు, పంచాయతీ కార్యదర్శి ఆర్.ఎస్.ఎస్. సూరపరాజు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ నాయకత్వంలో కామనగరువు పంచాయతీ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ పనులు పూర్తయ్యాక వీఎస్ఆర్ కాలనీ రూపురేఖలు మారిపోతాయని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కిరాణా షాపులే లక్ష్యంగా బంగారు గొలుసుల దొంగతనాలు

## ఇద్దరు ముద్దాయిల అరెస్ట్ : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా


**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కిరాణా షాపులను లక్ష్యంగా చేసుకుని వరుసగా బంగారు గొలుసుల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలను ద్రాక్షారామ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు రామచంద్రపురం సబ్‌డివిజన్ పరిధిలో జరిగిన దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 48 గ్రాముల బంగారం, నేరానికి ఉపయోగించిన స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. మురమళ్ల గ్రామానికి చెందిన రాయపురెడ్డి రమేష్ (25), మీసాల త్రిమూర్తులు అలియాస్ నాని (38) అప్పుల బాధతో దొంగతనాలకు అలవాటు పడ్డారని పోలీసులు తెలిపారు. వీరు ప్రధానంగా రోడ్డుపక్కన ఉన్న కిరాణా షాపులను లక్ష్యంగా చేసుకుని, షాపులో ఒంటరిగా ఉన్న మహిళలను గమనించేవారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తున్నట్లు నటించి, అదనుగా వారి మెడలోని బంగారు గొలుసులను తెంచుకుని స్కూటర్‌పై పరారయ్యేవారు. ఈ నిందితులు ఆగస్టు 31, 2025న పెద్దాపురంలో ఎల్ఐసీ కార్యాలయం సమీపంలోని కిరాణా దుకాణంలో మహిళ మెడలోని బంగారు త్రాడును దొంగతనం చేశారు. నవంబర్ 25, 2025న పిఠాపురంలో సామర్లకోట రోడ్డులోని షాపు వద్ద సిగరెట్లు కొనుగోలు చేస్తున్నట్లు నటించి మహిళ మెడలోని గొలుసును అపహరించారు. ఫిబ్రవరి 24, 2026న ద్రాక్షారామలోని అన్నాయిపేట ప్రాంతంలో షణ్ముఖ సూపర్ బజార్ వద్ద చాక్లెట్లు కొంటున్నట్లు నటించి మరో మహిళ మెడలోని గొలుసును లాక్కెళ్లారు. నేరాల నియంత్రణకు ఎస్పీ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి పోలీస్ అధికారి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిఘా ఉంచిన పోలీసులు ఫిబ్రవరి 27న సాయంత్రం 6 గంటల సమయంలో అన్నాయిపేట పాలకేంద్రం వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి 48 గ్రాముల బంగారు ఆభరణాలు (రెండు త్రాడులు, ఒక ముక్క), ఏపీ39 ఎస్ఎన్ 1985 నంబర్ గల సుజుకి యాక్సెస్ 125 స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన రామచంద్రపురం సీఐ ఎం. వెంకట నారాయణ, ద్రాక్షారామ ఎస్ఐ ఎం.లక్ష్మణ్, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, వెంకట రమణ, సుందర్ కుమార్, హోమ్ గార్డ్ రాంబాబు, క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# అమలాపురంలో 'ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్' ఏర్పాటు చేయాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆనందరావు డిమాండ్



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం ప్రాంతంలోని చేనేత కార్మికుల సమస్యలను రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే ఆనందరావు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా చేనేత సహకార సంస్థ అయిన ఏపిసిఓ వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపుల ఆలస్యం కారణంగా చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తక్షణ ఉపశమనం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, చేనేత కార్మికులకు భరోసానిచ్చే త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని నిరంతరంగా కొనసాగించాలని, మధ్యలో నిలిపివేయకుండా ప్రభుత్వ పరిరక్షణలో అమలు చేయాలని కోరారు. త్రిఫ్ట్ ఫండ్ చేనేత కుటుంబాలకు అత్యవసర సమయాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న అమలాపురంలో 'ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్'ను ఏర్పాటు చేయాలని ఎం.ఎల్.ఏ ఆనందరావు బలంగా విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా నూలు ఉత్పత్తి నుండి తయారీ, మార్కెటింగ్ వరకు సమగ్ర సదుపాయాలు ఒకే చోట అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. చేనేత, పవర్‌లూమ్, అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహం లభించి అమలాపురం ప్రాంతం టెక్స్టైల్ హబ్‌గా మారే అవకాశం ఉందన్నారు. చేనేత రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని, ఈ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని ఎం.ఎల్.ఏ ఆనందరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఆదిత్య స్కూల్ గొల్లగూడెంలో ఘనంగా సైన్స్ ఫెస్ట్ 2025-26



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం గొల్లగూడెం లోని ఆదిత్య స్కూల్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన సైన్స్ ఫెస్ట్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక విద్యార్థుల సృజనాత్మకతకు, శాస్త్రీయ ఆలోచనలకు అద్భుత వేదికగా నిలిచింది. సైన్స్, సోషల్, మ్యాథ్స్ అంశాలలో విద్యార్థులు రూపొందించిన వివిధ నమూనాలు, ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ఆలోచనా శక్తి, పరిశోధనా దృక్పథం, విషయంపై ఉన్న అవగాహన ప్రతి నమూనాలో స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. జి. అభిషేక్ రవి వర్మ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించుకోవడం, ప్రశ్నించే స్వభావాన్ని అలవాటు చేసుకోవడం, పరిశోధనా దృక్పథాన్ని పెంచుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి వారి సృజనాత్మకతను ప్రశంసిస్తూ పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నమూనాల్లో హ్యూమన్ సర్క్యులేటరీ సిస్టమ్ మోడల్ ఎంతో విశేషంగా నిలిచింది. రక్త ప్రసరణ విధానం, గుండె పని తీరు వంటి అంశాలను విద్యార్థులు స్పష్టంగా వివరించడం సందర్శకులను ఆకట్టుకుంది. అలాగే ఎంబ్రాయోనిక్ స్టేజెస్ పై రూపొందించిన పప్పెట్ షో శాస్త్రీయ అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా వినూత్నంగా ప్రదర్శించింది. న్యూరోట్రాన్స్‌మిటర్ పై రూపొందించిన నమూనా మానవ మెదడు పనితీరు, నర వ్యవస్థలో సంకేతాల మార్పిడి విధానాన్ని సృజనాత్మకంగా వివరించి అందరి ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై నమూనాలను వీక్షించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, వారి కృషిని అభినందించారు. విద్యార్థుల శ్రమ, ఉపాధ్యాయుల మార్గదర్శకత స్పష్టంగా కనిపించిందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి, ప్రిన్సిపాల్ కె. లక్ష్మీదేవి అభినందించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ సైన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. శాస్త్రీయ దృక్పథం, వినూత్న ఆలోచన, పరిశోధనా తత్వం కలిగిన విద్యార్థులే భవిష్యత్ భారతాన్ని నిర్మిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, ఆదిత్య స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచింది. శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందిస్తూ, భవిష్యత్ శాస్త్రవేత్తలకు తొలి అడుగుగా ఈ వేడుక నిలిచిందని చెప్పవచ్చు.

# బిజెపి కార్యాలయంలో 'ప్రజావారధి'

## పలు అంశాలపై వచ్చిన విజ్ఞాపనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్న 'జనతా వారధి' కార్యక్ర మాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. బిజెపి పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, కోరుకొండ ప్రాంతంలో చెరువుల ఆక్రమణ, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈరోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. జనతా వారధి జోనల్ ఇన్చార్జ్ బొమ్మల దత్తు, జిల్లా కన్వీనర్ శివరామరాజు,కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, పార్టీ జోనల్ కో ఇన్చార్జ్ పడాల హత్తి రామ్, పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి సూరి కిరణ్,మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆదిత్య రమదేవి సాహిత్య సేవా రంగాలలో

# మహిళా కీర్తి రత్న అవార్డుకు ఎంపిక

### ఈ పురస్కారం మార్చి 8న మహిళా దినోత్సవంలో అందుకోనున్నారు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న, ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ తెలుగు డాక్టర్ బి.హెచ్ వి.రమాదేవి కు సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా, సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా రంగాలలో అత్యున్నత స్థాయిలో ఉన్న శ్రీశ్రీ కళావేదిక వారు సామాజిక, సాహిత్య, సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్నందుకు గాను ఆమెకు మహిళా కీర్తిరత్న అవార్డు మార్చి -3న విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపాన సర్వోత్తమ గ్రంథాలయంలో, మార్చి-8 మహిళా దినోత్సవ సందర్భంను పురస్కరించుకుని ఇచ్చే ఈ అవార్డును ఆమె అందుకోనున్నారని, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఆమె జిల్లా, యూనివర్సిటీ అవార్డులు,14 సార్లు రక్తదానం చేసి రెడ్ క్రాస్ అవార్డు అందుకున్నారని, గతంలో డా.రమాదేవి అమెరికా అట్లాంటా అవార్డులు 3, ముంబై ఆంధ్ర మహాసభ అవార్డు, బెంగళూరు సిపి బ్రౌన్ అవార్డు ,తన రచనా వైదుష్యంతో సంపాదించారని, మూడుసార్లు ఉత్తమ ఉపాధ్యా యునిగా సావిత్రిబాయి పూలే అవార్డు ప్రజాపత్రిక అవార్డులు పొందారుని, 52 కథలు రెండు శతకాలు, వచన,పద్య కవిత్వంలో, అనేక ప్రక్రియలలో ఆమె తనదంటూ శైలిలో రచనలు సాగిస్తారని ఆయన గుర్తు చేసుకున్నారు. దేశ విదేశీయులు పాల్గొనే,కొన్ని సాహిత్య సంస్థలకు కూడా ఆమె ముఖ్య సలహాదారుగా ఉన్నారని ఆయన తెలియజే శారు. ఈ అవార్డు వచ్చినందుకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణారెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్. కె. ఎన్.రెహమాన్,ఎం.చంద్రశేఖర్,డి రామకృష్ణ బి శ్రీరామ్ లు,ఆదిత్య ఎన్. ఎస్.ఎస్.డీన్ డాక్టర్ జి.వి ఎస్ నాగేశ్వరరావు అభినందించారు. ఈ అవార్డులో సింహభాగం తమ తల్లిదండ్రులకు, అధినేతకు, డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డికి, వారి ప్రోత్సాహానికి, మరియు కళా గౌతమి డాక్టర్ బివిఎస్ మూర్తి, దివాన్ చెరువు శర్మ లకు,దక్కుతుందని రమాదేవి వినమ్రంగా చెప్పారు.

# కొంతంగి సహస్ర మిల్క్ డెయిరిలో ఆకస్మిక తనిఖీ

## పరీక్షలకు పాలు, నెయ్యి నమూనాల సేకరణ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగిలోని సహస్ర మిల్క్ డెయిరిలో జిల్లా ఆహార భద్రతా అధికారి (డిస్ట్రిక్ట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్) పి.కేశవ ప్రసాద్ శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. నెల్లిపూడికి చెందిన మామయ్య సైపిరెడ్డి దొరబాబు, హైదరాబాద్ లో నివాసం ఉంటున్న అల్లుడు గాడి శ్రీమన్నారాయణ ఉమ్మడిగా ఈ సహస్ర డైరీని నిర్వహిస్తున్నారు. ఈ డైరీ ప్రధాన భాగస్వామి దొరబాబుపైనే పూర్తి యాజమాన్యాన్ని విడిచిపెట్టి సహ భాగస్వామి శ్రీమన్నారాయణ హైదరాబాద్ కే పరిమితం అయ్యారు. దీంతో ల్యాబ్ టెక్నీషియన్ శివ, డైరీ బాయ్ సుమంత్ తో అంతగా చదువు లేని దొరబాబు గత ఏడాది నుంచి డైరీ తంతును నడిపేస్తున్నారు. ఈ డైరీలో ప్రమాణాలను పాటించడం లేదని, పెరుగు పుల్లగా ఉంటుందని, పాలు, నెయ్యి, పెరుగు నాణ్యతలపై సందేహాలు, ఆరోపణలూ వెల్లువెత్తున్నాయి. దీనికి తోడు రాజమహేంద్రవరంలో ఇటీవల కాలంలో కల్తీ పాల వల్ల మరణాలు సంభవించిన నేపథ్యంలో కొంతంగిలోని ఈ సహస్ర మిల్క్ డెయిరిలో ఈ ఆకస్మిక తనిఖీలను జిల్లా ఆహార భద్రతా అధికారి ఈ తనిఖీలను నిర్వహించారు. డైరీని, ల్యాబ్, దస్త్రాలను జిల్లా ఆహార భద్రతా అధికారి కేశవ ప్రసాద్ శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేసారు. ఆపై దొరబాబు నుంచి స్వీయ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. పాలు, నెయ్యి నమూనాలను సేకరించారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. నమూనాలను పరీక్షల కోసం కాకినాడలోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయానికి పంపిస్తాం అన్నారు. డెయిరీలోని ల్యాబ్ పరికరాలు సరిగా లేవు. ల్యాబ్ స్థాయిని మెరుగు పరచాల్సి ఉంది. ఆ మేరకు యాజమాన్యానికి సూచనలు ఇచ్చామన్నారు. నమూనాల పరీక్షా ఫలితాలు వచ్చాక తదుపరి చర్యలు ఆలోచిస్తామని అన్నారు.

### అడవిలో అర్ధరాత్రి

# ఆరుగురు జూదరుల అరెస్ట్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీసు స్టేషన్ పరిధిలోని కొంతంగి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఓ జూద స్థావరంపై అన్నవరం పోలీసులు గురువారం అర్ధరాత్రి మెరుపు దాడి చేసారు. జూదానికి సంబంధించి ముందస్తుగా అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఎస్సై జి.శ్రీహరిబాబు నేతృత్వంలో పక్కా ప్రణాళికతో ఈ దాడి చేశారు. ఫలితంగా జూదం ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి నుంచి రూ. 21,500 నగదుతో పాటు, తొమ్మిది మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఎస్సైకు అన్నవరం పోలీసు సిబ్బంది సహకారం అందించారు. ఈ మేరకు ఎస్సై జి.శ్రీహరిబాబు శుక్రవారం మీడియా ప్రకటనలో తెలిపారు. జూదం దాడి వివరాలు, నిందితుల ఫొటోలను మీడియాకు వెల్లడించిన ఎస్సై నిందితుల పేర్లను, వారి ఊర్ల వివరాలను, జూదం ఆడుతున్నది కేవలం పట్టుబడిన ఈ ఆరుగురు నిందితులేనా, ఇంకా ఎవరైనా తప్పించుకు పోయారా.? అసలు మొత్తం ఎంత మంది ఈ జూదంలో పాల్గొన్నారు.? తదితర విషయాలను వెల్లడించలేదు. అటవీ ప్రాంతంలో దాడి చేసిన సమయంలోని ఫొటోలకు బదులుగా అన్నవరం పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చిన తర్వాత సమయంలోని ఫొటోలనే మీడియాకు వెల్లడించడం గమనార్హం.

# జేఏసీ కాజులూరు మండల రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ ఏకగ్రీవం



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ సూచన మేరకు కాజులూరు మండల రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నిక ద్వారా రెవిన్యూ ఉద్యోగులు మండల స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన ప్రతినిధులు రెవిన్యూ శాఖ అభివృద్ధికి, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

**మండల రెవిన్యూ నూతన కార్యవర్గం :**

కాజులూరు మండల రెవిన్యూ జేఏసీ చైర్మన్ గా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.వేగేశ్వరరావు ఎన్నికయ్యారు. కో-చైర్మన్గా ఎంఈవివి సత్యనారాయణ, కన్వీనర్గా ఎం శ్రీరాములు, ట్రెజరర్గా సర్వేయర్ టి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వీరితో పాటు నలుగురు వైస్ చైర్మన్లను, ముగ్గురు జాయింట్ సెక్రటరీలను గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, గ్రామ సర్వేయర్లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది విభాగాల నుండి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు తహశీల్దార్ ఠాగూర్ పాల్గొని జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రెవిన్యూ ఉద్యోగుల ఐక్యత, సమన్వయం ద్వారా శాఖ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. జేఏసీ కార్యక్రమాలకు అన్ని విధాలా సహకారం అందిస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ ప్రచార కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షుడు, జేఏసీ వైస్ చైర్మన్ మద్దాల బాపూజీ, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జాయింట్ సెక్రటరీ అనిశెట్టి రామకృష్ణ, వైస్ చైర్మన్ మల్లేష్ అల్లాడి హాజరై ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

### ఇల్లు ఖాళీ చేయమన్నందుకు

# యజమానిని కొట్టిన కుటుంబ సభ్యులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ పరిధిలో గల విద్యుత్ నగర్ శ్యామ్ ఇనిస్టిట్యూట్ దగ్గర్లో పాలిక బేబీ అనే మహిళకు ఉన్న ఇల్లును మూడు సంవత్సరాల క్రితం పిఎస్ సత్య వెంకట్కు అగ్రిమెంట్ ప్రకారం లీజుకు ఇవ్వడం జరిగింది. అయితే లీజు అగ్రిమెంట్ టైం అయిపోవడంతో కాళీ చేయమని బేబీ గత కొన్ని నెలల ముందు తెలియపరచడం జరిగింది. అయితే లీజు టైం అయ్యిన తర్వాత మరో రెండు నెలలు గడుగు కూడా ఇచ్చింది. గడువు టైం కూడా అయింది. శుక్రవారం సాయంత్రం బేబీ ఖాళీ చేయండి అంటూ మరొకసారి చెప్పింది. ఇలా అన్నందుకు సత్య వెంకట్ అతను చెల్లి మరియు అతని తల్లి కలిసి బేబీ పై తిరగబడ్డారు. సత్యనారాయణ ఆమెను గట్టిగా కొట్టడంతో అక్కడే కుప్ప కూలిపోయింది. ఈ విషయం తెలిపిన తన స్నేహితులు వెళ్ళి ఆమెను సర్పవరం పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చారు.అనంతరం బేబీ మీడియాతో మాట్లాడుతూ సత్య వెంకట్రావు అతనీ సోదరి మరియు అతని తల్లి మమ్మల్ని చాలా ఇబ్బందులు పెడుతున్నారని అగ్రిమెంట్ ప్రకారం టైం అయిపోయిన మరల రెండు నెలలు ఇచ్చానని అయినా సరే మమ్మల్ని ఇబ్బందులు గురి చేస్తున్నారని మాకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కూడా ఆశ్రయించామని ఆమె మీడియాకు తెలిపారు. బేబీ వెంట జనసేన వీర మహిళలు సురేఖ, జోత్స్న, ఇందు, తదితరులు అని కూడా ఉన్నారు.

### అర్ కె టెక్నో స్కూల్ 37వ వార్షికోత్సవంలో

# పాల్గొన సినీ యాక్టర్, రైటర్ డైరెక్టర్ రచయిత తనికెళ్ళ భరణి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండల కేంద్రంలో అర్ కె టెక్నో స్కూల్ 37వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా సినీ యాక్టర్,రైటర్ , డైరెక్టర్,రచయిత తనికెళ్ళ భరణి,విక్టరీ గ్రూప్స్ ఫౌండర్ జి వెంకట్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా తనికెళ్ళ భరణీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతీ విద్యార్థికీ ప్రపంచాన్ని శాసించే శక్తిని ఇచ్చేది గురువేనని,పిల్లల పట్ల తల్లిదండ్రులకు వాత్సల్యం ఉండొచ్చు గాని బంగారు భవిష్యత్తు ఇచ్చేది మాత్రం గురువు మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టీచర్లు విద్యార్థులను భయపెట్టకుండా విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకునేలా నేర్పించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతీ విద్యార్థి మన మాతృ భాషను మర్చిపోరాదని ఈ నేపథ్యంలోనే ఆయన పద్యాలతో కూడిన మంచి అంశాలను తల్లిదండ్రులకు, విద్యార్థులకు అర్థమయ్యే భాషలో ప్రసంగించడం జరిగింది. మన తెలుగు జాతి సంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రులు మర్చిపోరాదని అన్నారు. విద్యార్థులకు గురువుల పట్ల గౌరవాన్ని,సంస్కృతి సాంప్రదాయాలను పూర్తిస్థాయిలో విద్యార్థులకు అవగాహన నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉందని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరా లను అధిరోహించేందుకు గురువు మంచి విద్యా బోధనను అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్కే టెక్నో స్కూల్ చైర్మన్ గెడ్డం రాజేష్,స్కూల్ వైస్ చైర్మన్ కనికి రెడ్డి,ప్రిన్సిపాల్ వి వెంకటరెడ్డి,కరస్పాండెంట్ ప్రసన్న రెడ్డి, హెచ్ఎం టి రామకృష్ణ,స్కూల్ ఉపాధ్యా యులు,విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ డివిజన్లో 61 శాతం పన్నుల వసూలు

### కాకినాడ డిఎల్పీఓ అన్నమణి



**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ డివిజన్లో ఇప్పటివరకు 61% పన్నులు వసూలు చేయడం జరిగిందని కాకినాడ డీఎల్పిఓ టి.అన్నామణి తెలిపారు. శుక్రవారం కాజులూరు మండలంలోని గొల్లపాలెం, పెనుమల్ల, తర్లంపూడి, చేదువాడ, కాజులూరు, కోలంక, గ్రామాల్లో పన్నులు వసూళ్ల ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్పీఓ మాట్లాడుతూ పన్నుల వసూలును వేగవంతం చేయాలనీ ఆదేశించారు. ప్రస్తుతం కాకినాడ డివిజన్లో 8 మండలాల్లో 61% పన్నులు, కాజులూరు మండలంలో 58.88 శాతం మాత్రమే పన్నులు వసూలవడం వల్ల అభివృద్ధి కార్యక్రమాల పై ప్రభావితమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్, భాగ్యవతి, శోమశ్రీ, సుధారాణి, ఈశ్వరి, చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజానగరం ఎమ్మెల్యే హామీలు నెరవేర్చాలి : పలివెల వీరబాబు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు మద్దతు ధర, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన వంటి అంశాలు కార్యరూపం దాల్చాలని ఆయన కోరారు. ప్రజలు నమ్మి ఓటు వేసిన తర్వాత హామీలు అమలు చేయకపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక, టైమ్లైన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఉన్న సీలింగ్ భూములను గుర్తించి భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని కూడా ఆయన కోరారు. కొంతమంది ప్రభావశీలులు ఆక్రమించుకున్న సీలింగ్ భూములను స్వాధీనం చేసుకుని పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. దళితులు, గిరిజనులు, పేద రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇచ్చిన హామీలు అమలు కాకపోతే ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టేందుకు సిపిఐ (ఎంఎల్) సిద్ధంగా ఉందని పలివెల వీరబాబు తెలిపారు.

# జూన్ 3న యమున పుష్కరాలకు ఐఆర్సిటిసి ఏర్పాట్లు

**-అయోధ్య, కాశీ, ప్రయాగ్ రాజ్ యాత్రకు భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు**

**-పదిరోజులు, 9రాత్రులతో జూన్ 12వరకు సాగే యాత్ర - ఐఆర్సిటిసి ఏరియా మేనేజర్ రాజా వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్.సిటిసి) లిమిటెడ్ ప్రస్తుతం నడుపుతున్న ప్రత్యేక ప్యాకేజి రైళ్లతో పాటు వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను నడుపుతోంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఐఆర్.సిటిసి ఏరియా మేనేజర్ ఎం రాజా బుధవారం ఉదయం రాజమండ్రి రైల్వే స్టేషన్ లో స్టేషన్ మేనేజర్ రంగనాథ్, పిఆర్ ఓ బాలాజీ తదితరులతో కల్సి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సౌత్ సెంట్రల్ జోన్ సికింద్రాబాద్ నుండి అయోధ్య - కాశీ యమున పుష్కరాలు స్పెషల్ను కవర్ చేసే భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలును నడుపుతోందని ఆయన తెలిపారు. బైద్యనాథ్ ధామ్తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర యమునా పుష్కరాలు స్పెషల్ రైలు జూన్ 3వ తేదీన బయలుదేరుతుందని 12వ తేదీతో యాత్ర ముగుస్తుందని 9రాత్రులతో కూడిన 10రోజుల యాత్రలో పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయం, బైద్యనాథ్ జ్యోతిర్లింగ ఆలయం, కాశీ విశ్వనాథ ఆలయం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణా దేవి ఆలయం, గంగా హారతి, అయోధ్యసరయు నది దగ్గర రామజన్మ భూమి, హనుమాన్ ఘరి, ఆరతి, ప్రయాగ్రాజ్ త్రివేణి సంగమం (యమునా పుష్కరాలు స్పెషల్) చూడవచ్చని రాజా వివరించారు. సికింద్రాబాద్ నుండి విజయవాడ గుడివాడ, భీమవరం, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట తుని మీదుగా యాత్ర సాగుతుందని తెలిపారు. ఒక్కొక్కరికి టికెట్ ధర స్లీపర్ 16,700 (పెద్దలకు), 15,600 (పిల్లలకు); థర్డ్ ఏసీ 26,100 (పెద్దలకు), 24,800 (పిల్లలకు); సెకండ్ ఏసీ 34,100 (పెద్దలకు), 32,500 (పిల్లలకు) ప్రయాణ ప్రణాళిక ప్రకారం బడ్జెట్ హోటళ్లలో రాత్రి బస ఉంటుందని, స్లీపర్ లో ప్రయాణించేవారికి నాన్ ఏసీ రూమ్స్, ఎసిలో ప్రయాణించేవారికి ఏసీ రూమ్స్ లో వసతి కల్పిస్తారని తెలిపారు. ఆలయాల దగ్గరకు వెళ్ళడానికి స్లీపర్, థర్డ్ ఎసిలకు నాన్ ఏసీ వాహనాలు, సెకండ్ ఎసిలో ప్రయాణించే వారికి ఏసీ వాహనాలు సమకూరుస్తారు. టూర్ మొత్తంలో ఉదయం టీ, అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం (శాఖాహారం మాత్రమే) ఐ ఆర్ సిటిసి సమకూరుస్తుందని రాజా వివరించారు. ప్రయాణీకులకు ప్రయాణ బీమా, వృత్తిపరమైన, స్నేహపూర్వక పర్యటన ఎస్కార్ట్ సేవలు ఉంటాయని ఆయన తెలిపారు. రైలులో భద్రత, అవసరమైన సహాయం కోసం ఐఆర్.సిటిసి టూర్ మేనేజర్లు టూర్ అంతటా ప్రయాణిస్తారని ఆయన తెలిపారు.

**మరిన్ని ప్యాకేజీ టూర్లు ...**

ఇదే కాకుండా మార్చి 21న దివ్య దక్షిణ యాత్ర పేరిట జ్యోతిర్లింగాలతో కూడిన 9రోజుల యాత్ర మొదలువుతుందని(ధర ఒక్కొక్కరికి రూ 14,700), 11రోజులపాటు సాగే సప్త జ్యోతిర్లింగ యాత్ర(ధర రూ 17,600) ఏప్రిల్ 14న మొదలవుతుందని రాజా వివరించారు. 10రోజులపాటు సాగే అయోధ్య కాశీ పుణ్యక్షేత్ర యాత్ర (ధర రూ 16,700) ఏప్రిల్ 28న మొదలవుతుందని తెలిపారు. 10రోజులపాటు సాగె మాతా వైష్ణోదేవి, హరిద్వార్ యాత్ర (ధర రూ 16,500) మే 5వ తేదీన ప్రారంభమవు తుందని ఆయన తెలిపారు. 8రోజులపాటు సాగే అరుణాచలం, చిదంబరం లతో కూడిన దివ్య దక్షిణ యాత్ర (ధర రూ 14,500) మే 24న ప్రారంభమవుందని రాజా తెలిపారు. బుకింగ్ కోసం ఐఆర్.సిటిసి రైల్వే రిటైరింగ్ రూమ్ దగ్గర, విజయవాడ రైల్వే స్టేషన్లో 98666 93224, 7670900482, 00698, 9281495848, 928103 నెంబర్లను సంప్రదించాలని ఏరియా మేనేజర్ రాజా సూచించారు. మరిన్ని వివరాలు, ఆన్లైన్ బుకింగ్ల కోసం ఐఆర్.సిటిసి వెబ్ సైట్ http://www.irctctourism.com చూడాలని ఆయన సూచించారు.

### వైసీపీ ఎమ్మెల్సీలు సోము వీర్రాజుకి

# క్షమాపణ చెప్పాలని బిజెపి శ్రేణుల డిమాండ్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో బిజెపి ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజుపై వైసిపి ఎమ్మెల్సీ లు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేష్ యాదవ్ దురుసు ప్రవర్తనను ఖండిస్తూ రాజమండ్రి క్వారీ మార్కెట్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి.ప్రజాస్వామ్య దేవాలయం లాంటి చట్టసభలలో వైసిపి ఎమ్మెల్సీల అనుచిత ప్రవర్తన దురదృష్టకరమని దశాబ్దాలుగా సిద్ధాంత ప్రాతిపదికగా పనిచేసిన సోము వీర్రాజు లాంటి వ్యక్తులపై ఇలా ప్రవర్తించడం తీవ్ర ఖండనీయమైన చర్య అని జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు. దీనిపై వెంటనే వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని లేదంటే పార్టీ శ్రేణుల నుంచి ఎదురయ్యే ప్రతిస్పందనకు వైసిపినే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు మాట్లాడుతూ మేధావుల సభలో చర్చల ద్వారా ప్రజాస్వామ్య యుతంగా జరగాల్సిన ప్రక్రియను వైసీపీ దిగజార్చిందని అన్నారు. రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో రౌడీ పాలన సాగిందని ఇప్పుడు కూడా వారు తీరు మార్చుకోకపోతే ప్రజలను శాశ్వతంగా దూరం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సిపల్లి హారిక,అడబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### కల్తీ పాల, కలుషిత జలాల సమస్యపై

# సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్.. సమీక్ష

### జిల్లా యంత్రాంగానికి సీఎం స్పష్టమైన దిశా నిర్దేశం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఎస్పీ డి.నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ఎంసి, పశు సంవర్ధక శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం అమరావతి నుంచి తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రజా ప్రతినిధులతో కల్తీ పాలు, కలుషిత జలాల పరిస్థితిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్షేత్ర స్థాయిలో ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించడం జరిగింది. జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సమ స్యలను మూలం నుండే గుర్తించి, ఎటువంటి ఉదాసీనతకు తావు లేకుండా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అందుకు అనుసరించి క్రియాశీలంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. డేటా విశ్లేషణకు సంబంధించిన సేకరించిన సమాచారం సరైన విధంగా విశ్లేషించి, సమస్య పరిష్కార మార్గాలను రూపొందించాలన్నారు. సిద్ధాంతాత్మకంగా కాకుండా ఆచరణ సాధ్యం అయ్యే విధంగా ఫలితాల మీద దృష్టి పెట్టాలన్నారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలనీ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆడిట్ ఫలితాలు, ల్యాబ్ రిపోర్టులు క్షేత్ర స్థాయి పరిశీలనలతో సమ్మిళితం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ఆమేరకు స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా, నిరంతర పర్యవేక్షణ చెయ్యడం ముఖ్యం అన్నారు. శనివారం మరో సారి సమీక్ష నిర్వహించండం జరుగుతుందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారికి జిల్లాలో కల్తీ పాల ఘటన వివరాలు తెలియ చేస్తూ, ఈ సమాచారం తెలిసిన వెంటనే తగిన చర్యలు చేపట్టడం ప్రారంభించామని తెలియ చేశారు. ఘటన జరిగిన నేపథ్యంలో స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో ఒకే కుటుంబానికి చెందిన వృద్ధులు నలుగురు ఫిబ్రవరి 22న అడ్మిషన్ అయ్యారని తెలిపారు. బాధితులు అనూరియా (మూత్ర విసర్జన లేకపోవడం), వాంతులు, కడుపు నొప్పి, డయాలసిస్ అవసరమయ్యే తీవ్రమైన మూత్రపిండ వైఫల్యంతో చౌడేశ్వర నగర్, స్వరూప నగర్, లాలా చెరువు ప్రాంతాల నుండి వివిధ ఆసుపత్రుల్లో చేరారనీ తెలిపారు. ప్రాథమిక క్లినికల్ ఫలితాల ఆధారంగా, విషపూరిత పాల కారణంగా కిడ్నీ పనితీరు తగ్గినట్లు, సీరం క్రియేటినిన్ స్థాయిలు పెరగడం వల్ల తీవ్రత ఎక్కువ ఉంటుందని వైద్యులు సూచనలు చేయడం జరిగిందనీ తెలిపారు. ఎపిడెమియోలాజీ పరిశీలనలో పాల వినియోగం మరియు కేసుల మధ్య ప్రబలమైన సంబంధంగా ప్రాథమికంగా గుర్తించబడిందనీ, పరీక్షల వివరాలు వొచ్చిన తర్వాత వాస్తవ కారణాలు పై స్పష్టత వస్తుందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. పాల సరఫరా నియంత్రణలో వరలక్ష్మి మిల్క్ డైరీ, నరసాపురం గ్రామం, కోరుకోండ మండలం ద్వారా సరఫరా నిలిపివేయడం జరిగిందన్నారు. పాల కల్తీ కు సంబంధించి మొత్తం అడ్మిషన్లు 20 కాగా వారిలో 5 మరణాలు సంభవించాయనీ , 15 మంది చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఈ ఘటన తర్వాత పరిష్కార చర్యలుగా వేగవంతం చేయడం జరిగిందనీ, క్షేత్ర స్థాయిలో 9 వైద్య బృందాలు 110 గృహాలను సందర్శించి 315 రక్త నమూనాలను సేకరించామన్నారు. మరింత విస్తృత స్థాయిలో జిల్లా లో వనరుబుల్ ప్రాంతాలపై ప్రత్యేక విజిలెన్స్ కమిషనర్ రాహుల్ మీనా ఆధ్వర్యంలో 14 సర్వైవల్ బృందాల ద్వారా 957 కుటుంబాలను ప్రతిరోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు "ప్రజల ప్రాణాలను కాపాడడం, వెంటనే వైద్య చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను నివారించడం ప్రధాన లక్ష్యం"గా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. రాజమహేంద్రవరం అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు, ప్రభుత్వ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు. అత్యాధునిక వైద్య సేవలు అందించే క్రమంలో విజయవాడ రైన్ బో ఆసుపత్రి సహకారంతో బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, బాధితుల నష్ట పరిహారం చెల్లించడం, మెరుగైన వైద్య సేవలను భవిష్యత్తులో కూడా క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. కల్తీ పాలు ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే సదరు వెండర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించడం జరిగిందని ఎస్పీ డి. నరసింహ కిషోర్ తెలిపారు.వినియోగదారులు పాలు విషయంలో తేడా ఉన్న విషయం గుర్తించినట్టు తెలిపారు. ప్రస్తుతం వాస్తవ వివరాలు తెలుసుకునే దిశలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు.

## నగర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన

### కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల సంక్షేమం, నగరాభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ ఉండాలని కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో బడ్జెట్ ముసాయిదాపై అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొంత ఆదాయ వనరులు, పన్నులు, పన్నేతర ఆదాయ వనరులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్లకు సంబంధించిన పద్దులపై సుదీర్ఘంగా చర్చించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆమోదించిన బడ్జెట్ అంచనాలకు తగ్గట్లు ఆదాయం సమకూరిందా లేదా..? 2026-27 కు సంబంధించి అన్ని విభాగాల పద్దుల వివరములతో సమగ్రంగా పరిశీలించి బడ్జెట్ ను రూపొందించారా లేదా..? అన్న విషయాన్ని విభాగాధిపతులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పన్నుల ఆదాయం ప్రధానమని, వాటి వసూళ్లను పకడ్బందీగా చేపట్టి అంచనాలకు తగ్గకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఆదాయవనరులు సమకూర్చుకునేందుకు తగిన అవకాశాలు కల్పించుకునేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వీలైనన్ని గ్రాంట్లను రాబట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అవకాశం ఉన్న మేరకు ప్రజలపై భారం పడకుండా వనరుల సాధన కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్ఈ రీటా, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, అకౌంటెంట్ నాగమణి, ఈఈలు మదర్షా అలీ, మాధవి, పాల్గొన్నారు.

## 'మార్చి 8న రాష్ట్ర కాపుల ఆత్మీయ సదస్సు'

### పవన్ కల్యాణ్‌కు, ముద్రగడ పద్మనాభరెడ్డికి ఆహ్వానం లేదు - కార్యక్రమం విజయవంతానికి వడ్డీ మల్లికార్జున్ ప్రసాద్ పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాపుల హక్కుల సాధనే లక్ష్యంగా మార్చి 8న రాజమండ్రి 'అర్బన్ కేఫ్'లో రాష్ట్రస్థాయి ఆత్మీయ సదస్సు నిర్వహించను న్నట్లు కాపు నేత, బిసివై పార్టీ పిఏసి సభ్యుడు వడ్డి మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రాజమండ్రిలోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొలిత ఈ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ ఆత్మీయ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున కాపు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సదస్సుకు సంబంధించి తనతోపాటు ఇతర నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. కాపు సంఘీయుల స్థితిగతులు, ప్రధానంగా వారి సమస్యలపై చర్చిస్తామన్నారు. అలాగే సదస్సులో కాపుల భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని పేర్కొన్నారు. అమరావతిలో కాపుల కోసం 500 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాపు సంఘీయులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సరస్సును విజయవంతం చేయాలని వడ్డీ మల్లికార్జున ప్రసాద్ పిలుపునిచ్చారు.తాను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముద్రగడ పద్మనాభరెడ్డికి ఆహ్వానం లేదని ఆయన వ్యాఖ్యానించారు. కాపులంతా హాజరై సామాజిక ఐక్యతను చాటాలన్నారు.ఈ సమావేశంలో దేశిరెడ్డి బలరామనాయుడు,కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు (అను) తదితరులు పాల్గొన్నారు.

### పదో తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ సవరణలకు

## రేపే తుది అవకాశం

### డి.ఈ.ఓ కె.వాసుదేవరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుల కార్యాల యం, మంగళగిరి వారి సూచనల మేరకు, మార్చి 2026లో నిర్వహించ నున్న పదో తరగతి (ఎస్ ఎస్ సి) పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల నామినల్ రోల్స్‌లో ఉన్న వివరాల సవరణకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖా ధికారి కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

**సవరణల గడువు:**

26.02.2026 నుండి 28.02.2026 వరకు సవరణలకు అవకాశం కల్పించబడిందన్నారు. అందులో భాగంగా నేడు, ఫిబ్రవరి 28వ తేదీ చివరి అవకాశమని ఆయన పేర్కొన్నారు. విద్యాసంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏం సవరించుకోవచ్చు? విద్యార్థి పేరు, పుట్టిన తేదీ తదితర వ్యక్తిగత వివరాలలో దొర్లిన తప్పులను సరిదిద్దుకోవచ్చు. ఎలా సవరించాలి? ఆధార్‌తో ధృవీకరించిన వివరాలను మాత్రమే (యూ-డైస్ ప్లస్) పోర్టల్‌లో అప్డేట్ చేయాలి. ఫిబ్రవరి 26 నుండి 28 వరకు రికార్డులు ఇంకా సరిపోలని విద్యార్థులకు మరొక అవకాశం ఇవ్వడం జరిగిందనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారంలో చివరిసారిగా వివరాలు సరిదిద్దు కునేందుకు అవకాశం కల్పించనున్నట్లు సంచాలకులు ప్రభుత్వ పరీక్షల విభాగం, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి వారు వెల్లడించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థల అధిపతులు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి, పాఠశాల రికార్డులు మరియు ఆధార్ వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. తద్వారా మార్కుల మెమోలు, సర్టిఫికెట్లు మరియు భవిష్యత్తు విద్యా రికార్డుల్లో తప్పులు చోటు చేసుకోకుండా నివారించ వచ్చున్నారు. ఆధార్ వివరాలు మరియు పాఠశాల రికార్డుల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే వాటిని తీవ్రంగా పరిగణిస్తారని, అలాంటి తప్పులకు సంబంధిత విద్యాసంస్థ అధిపతే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కావున జిల్లా లోని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖా ధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుని విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచూడాలని జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు తెలిపారు.

## ఖండవల్లి లక్ష్మికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుభాకాంక్షలు

### - ధన్యవాదాలు తెలిపిన ఖండవల్లి లక్ష్మి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నంది అవార్డును తీసుకున్న తనకు శుక్రవారం రాజానగరం ఎమ్మెల్యే బత్తులబలరామకృష్ణ ఆశీస్సులు, శుభాకాంక్షలు అందచేశారని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షు రాలు ఖండవల్లి లక్ష్మి సంతోషం వ్యక్తం చేశారు.తనకు ఆశీస్సులు అందచేసినందుకు దళిత కుటుంబ సభ్యులందరి తరఫునుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు.వెంకటలక్ష్మి వదినకు, అన్న, బలరామకృష్ణకు తమ కుటుంబం తరఫున తరఫున హృదయపూర్వక ధన్యవాదాలని, మీ ప్రేమ ఇప్పుడు ఇలాగే ఉండాలని, మీ ఆడపడుచుగా మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఖండవల్లి లక్ష్మి పేర్కొన్నారు.

### నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో

## విద్యార్థులతో కేకేసి (స్టోరీ టెల్లింగ్)

### చిట్టి చిట్టి చిన్నారులు వేషధారణలతో ప్రతిభను ప్రదర్శిన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వి.ఎల్‌పురంలో స్థానిక ఉన్న నారాయణ ఒలింపియాడ్ స్కూల్లో నర్సరీ, ఎక్కేజీ, యూకేజి విద్యార్థులకు కహనీ యోన్ కాకేరావాన్ కేకేసి (స్టోరీ టెల్లింగ్) ప్రోగ్రాం క్లస్టర్ ప్రిన్సిపాల్ ఆళ్ళ నీరజా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో చిట్టి చిట్టి చిన్నారులు తమ తమ వేషధారణలతో వచ్చితమ తమ శైలిలో తమకున్న ప్రతిభను ప్రదర్శించారు.మా విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా చెప్పడంలో ముందుంటారనీ,ఈ ప్రోగ్రాం ద్వారా పిల్లలు అందరిలో ఇంగ్లీషులో మాట్లాడడం క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయనీ క్లస్టర్ ప్రిన్సిపాల్ ఆళ్ల నీరజ తెలియజేసారు. ఇందులో భాగంగా ఇ.కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ రామలక్ష్మి ,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా ఎంల్గొన్నారు.

## బొత్స సత్యనారాయణ కిరాక్ ఆర్‌పి బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాపు జాతి ముద్దుబిడ్డ పోరాట యోధులు క్రమశిక్షణ కలిగిన నేత బొత్స సత్యనారాయణ కిరాక్ ఆర్‌పి బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ యువ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు ముద్దాల తిరుపతిరావు (అను) ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అను మాట్లాడుతూ కిరాక్ ఆర్పి అనుచిత వ్యాఖ్యలకు తో పెద్దలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణకి క్షమాపణ చెప్పాలని,బొత్స సత్యనారాయణ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన నేత, ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు, కార్యకర్తలకు అండగా నిలబడే నైజం ఆయనను ఈ ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళింది. ఇటీవల కొన్ని అనారోగ్య కారణాల వలన ఆయన మాట స్పష్టత లోపించింది. అనారోగ్య కారణాలతో స్పష్టత లోపిస్తే దాన్ని వ్యంగ్యంగా,వెటకారం చేసిన కమెడియన్‌పై ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అనారోగ్యం అనేటువంటిది ఎవరికీ చెప్పిరాదు. ఈరోజు బొత్స సత్యనారాయణ అయి ఉండవచ్చు, రేపు నేతలకు రాదని భరోసా ఏమీ లేదు. అప్పుడు ఇలాగే వ్యంగంగా వెటకారంగా కమెడియన్లు మాట్లాడితే చూస్తూ ఊరుకుంటారా,వేలాది నాయకులను తయారు చేసిన పెద్దలు బొత్స సత్యనారాయణ గురించి మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి. కిరాక్ ఆర్‌పి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అను డిమాండ్ చేశారు.

### కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి

## జాతర మహోత్సవం

### ఆలయ పరిసర ప్రాంతాల్లో నిఘా కోసం డ్రోన్లు సోలార్ సిసి కెమెరాల వినియోగం

### ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

### ఆలయం వద్ద ఇంటిగ్రేటెడ్ అవుట్ పోస్టు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నర సింహ కిషోర్ ఆదేశాల మేరకు కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోరుకొండ గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మి నరసింహ స్వామి జాతర మహో త్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో స్నానపు ఘాట్ల వద్ద, ఆలయాల వద్ద, క్యూ లైన్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా తెల్లవారుజాము నుంచే లా అండ్ ఆర్డర్, సిసిఎస్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది విధులలో ఉన్నారు.ఈ జాతర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## మార్చి 27న శ్రీరామ శోభాయాత్ర

### పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో పోస్టర్ ఆవిష్కరణ - పుష్కర్ ఘాట్‌లో బ్యానర్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్చి 27వ తేదీన శ్రీరామ నవమి పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిం చనున్న భారీ బైక్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్ ను శు క్రవారం పెద్ద ఆంజనేయ స్వామి గుడిలో ఉత్సవ సమితి అధ్యక్షులు పతివాడ రామరాజు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం పుష్కర్ ఘాట్ దగ్గర బ్యానర్ ఆవిష్కరించారు. ఉత్సవ సమితి కార్యదర్శి యడ్లవలి అయ్యప్ప స్వామి, గణేష్ ఉత్సవ సమితి జిల్లా కార్యదర్శి కోట శ్రీనివాస రావు, సోముజీ, కురగంటి సతీష్ జగదీష్ రాజ్ పురోహిత్, కర్రి శ్రీనివాస్, పి. గోపాల రెడ్డి, బొమ్ముల రవిచంద్ర, బెజ్జవరపు రవి, ప్రదీప్, లీలా శంకర్, బజరంగ్దళ్ ప్రదీప్ యాదవ్, జై కృష్ణ, గోరక్షణ సమితి దమ్ము మహేష్, సత్య, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పతివాడ రామరాజు మాట్లాడుతూ గత కొన్నేళ్ల నుంచి ప్రతియేటా శ్రీరామనవమి నాడు శోభాయాత్ర పెద్దఎత్తున నిర్వహించుకుంటు న్నామని గుర్తుచేసారు. ఈ ఏడాది మార్చి 27వ తేదీన శ్రీరామ నవమి వేడుక సందర్భంగా శోభాయాత్రలో మరింత ఎక్కువమందిని భాగస్వాముల నుచేసి, విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. క్రమశిక్షణతో పురవీధుల గుండా శోభా యాత్ర సాగడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలని ఆయన కోరారు.




## హైదరాబాద్‌లో అడుగు పెట్టిన విజయ్-రష్మిక..

# అభిమానుల ఘన స్వాగతం..

రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ ప్యాలెస్ వేదికగా పెళ్లిపీటలెక్కిన విజయ్ - రష్మిక దంపతులు హైదరాబాద్ చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టుతో వచ్చిన ఈ కొత్త దంపతులకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. టాలీవుడ్ కొత్త జంట విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న హైదరాబాద్ చేరుకున్నారు. ఉదయ్‌పూర్‌లో గ్రాండ్ వెడ్డింగ్ తర్వాత ఈ కొత్త దంపతులు శుక్రవారం (ఫిబ్రవరి 27) సాయంత్రం హైదరాబాద్ కు చేరుకున్నారు. ఫ్యామిలీతో కలిసి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ఈ నవ దంపతులకు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. కాగా గురువారం (ఫిబ్రవరి 26)న విజయ్- రష్మిక మందన్నాల వివాహం అట్టహాసంగా జరిగింది. రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ ప్యాలెస్ వేదికగా జరిగిన ఈ వివాహ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు హాజరయ్యారు. అలాగే పలువరు సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కాగా పెళ్లి తంతు పూర్తయిన తర్వాత స్వయంగా విజయ్- రష్మికలే తమ పెళ్లి వేడుకలను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. దీంతో ఇప్పటికీ ఈ పెళ్లి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా మార్చ్ 04న విజయ్- రష్మికల వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఇందుకోసం హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ ను వేదికగా ఎంచుకున్నారని తెలుస్తోంది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు విజయ- రష్మికల రిసెప్షన్‌కు హాజరుకానున్నారని సమాచారం.

సినీ వాయిస్ CINEMA

రీన్ ఖాన్ ఫిట్‌నెస్ సీక్రెట్ తెలిస్తే

# షాక్ అవ్వాల్సిందే!

### 30 కిలోల బరువుతో స్క్వాట్స్!



సినిమా వెండితెరపై తన గ్లామర్‌తో అభిమానులను ఆకట్టుకుని, మెస్మరైజ్ చేసి మెప్పించే ఆ నటి, ప్రస్తుతం జిమ్‌లో తన శక్తి సామర్థ్యాలతో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. సాధారణంగా హీరోయిన్లు యోగా లేదా కార్డియో వ్యాయామాలకే ప్రాధాన్యత ఇస్తూ ఉంటారని చాలా మంది భావిస్తూ ఉంటారు. కానీ, ఈ అందాల భామ మాత్రం ఏకంగా 20ం కిలోల బరువును ఎత్తి 'గోబ్లెట్ స్క్వాట్స్' చేస్తూ ఫిట్‌నెస్ ప్రియుల మతి పోగొడుతోంది. ఆమె వర్కవుట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ఆమె ఒకప్పుడు బాలీవుడ్ స్టార్ హీరో సరసన పరిచయమై, తన రూపంతో అందరినీ ఆకట్టుకుంది. కాలక్రమేణా తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ఈ నటి, ఇప్పుడు ఏకంగా హెవీ వెయిట్ లిఫ్టింగ్ చేస్తూ కనిపిస్తోంది. 38 ఏళ్ల వయసులో కూడా ఇంతటి శక్తి ఆమెకు ఎక్కడ నుండి వచ్చింది? తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన వీడియోలో 70 పౌండ్ల (30 కిలోల) బరువును పట్టుకుని స్క్వాట్స్ చేస్తూ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఆ పవర్‌ఫుల్ వర్కవుట్ వెనుక ఉన్న ఆరోగ్య రహస్యాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. ఆ అద్భుతమైన నటి మరెవరో కాదు.. జరీన్ ఖాన్.

**గోబ్లెట్ స్క్వాట్స్ అంటే..**

జరీన్ ఖాన్ చేస్తున్న ఈ వ్యాయామాన్ని 'గోబ్లెట్ స్క్వాట్స్' అని పిలుస్తారు. ఇందులో బరువును గుండెకు దగ్గరగా పట్టుకుని కూర్చుని లేవాల్సి ఉంటుంది. ఇది కేవలం కాళ్లకే కాకుండా శరీరంలోని వివిధ కండరాలపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా క్వాడ్రిసెప్స్, గ్లూట్స్, హ్యామ్‌స్ట్రింగ్స్ వంటి కండరాలు బలోపేతం అవుతాయి. బరువును ఛాతీకి దగ్గరగా పట్టుకోవడం వల్ల శరీర భంగిమ మెరుగుపడటమే కాకుండా, వెన్నెముక నిటారుగా ఉంటుంది. జరీన్ ఖాన్ చేస్తున్న ఈ భారీ వర్కవుట్ గురించి డైటీషియన్ గరిమా గోయల్ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 30 కిలోల బరువుతో స్క్వాట్స్ చేయడం అనేది అడ్వాన్స్‌డ్ స్ట్రెంత్ కండిషనింగ్‌కు నిదర్శనం అని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇలాంటి వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

**ఆరోగ్య ప్రయోజనాలు..**

వెయిట్ లిఫ్టింగ్ చేయడం వల్ల మహిళల్లో ఎముకల సాంద్రత పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో వచ్చే కీళ్ల నొప్పులను నివారిస్తుంది.

కండరాల కదలిక వల్ల జీవక్రియ రేటు పెరిగి, కొవ్వు వేగంగా కరుగుతుంది. ఇది బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది.

స్ట్రెంత్ ట్రైనింగ్ వల్ల శరీరంలో ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

కీళ్ల చుట్టూ ఉండే కండరాలు బలంగా మారడం వల్ల శరీరానికి మంచి స్థిరత్వం లభిస్తుంది.

జరీన్ ఖాన్ కేవలం తన అందంతోనే కాకుండా, తన శక్తితోనూ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తోంది. వయసుతో సంబంధం లేకుండా సరైన శిక్షణతో ఇటువంటి కఠినమైన వ్యాయామాలు చేయవచ్చని ఆమె నిరూపిస్తోంది.

క్రీడా వాయిస్

# అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట..

### బుమ్రా, ట్రెంట్ బౌల్ట్‌లను వెనక్కి నెట్టి సరికొత్త చరిత్ర




ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే రెండోసారి టీ20 ప్రపంచ కప్ అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

# అభిషేక్ శర్మను విమర్శిస్తారా?

### బ్యాట్ స్వింగ్ చూసి మాట్లాడండి.. పాక్ మాజీ క్రికెటర్ పై అశ్విన్ ఫైర్




టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిపై గత కొన్ని రోజులుగా పెద్ద చర్చ నడుస్తోంది. ముఖ్యంగా పాకిస్థాన్ మాజీ బౌలర్ మహమ్మద్ అమీర్, అభిషేక్‌ను ఉద్దేశించి చేసిన లప్పేబాజ్(గుడ్డిగా బ్యాట్ ఊపేవాడు) అనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. వరుసగా మూడు సార్లు డకౌట్ అయినప్పుడు అభిషేక్‌ను విమర్శించిన వారందరికీ, జింబాబ్వేపై 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో అతను గట్టి సమాధానం ఇచ్చాడు. తాజాగా ఈ వివాదంలోకి భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఎంట్రీ ఇచ్చి, మహమ్మద్ అమీర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అభిషేక్ శర్మను లప్పేబాజ్ అనడంపై అశ్విన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అభిషేక్ ఆడే తీరును ఎవరైనా విమర్శించవచ్చు కానీ, అతనికి టెక్నిక్ లేదని అనడం తగదని అశ్విన్ స్పష్టం చేశారు. "ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో అత్యుత్తమ బ్యాట్ స్వింగ్(బ్యాట్ ఊపే వేగం, శైలి) ఉన్న ఆటగాళ్లలో అభిషేక్ ఒకడు. మనందరికీ తెలుసు, యువరాజ్ సింగ్ అతనికి మెంటార్‌గా ఉన్నారని. నా ఉద్దేశంలో అభిషేక్ బ్యాట్ స్వింగ్ స్వయానా యువరాజ్ సింగ్ కంటే మెరుగ్గా ఉంటుంది. ఇంతకంటే అందమైన బ్యాట్ స్వింగ్‌ను మనం ఊహించలేం" అంటూ అశ్విన్ ఆకాశానికెత్తారు. అభిషేక్ శర్మ బంతిని బాదినప్పుడు అది చాలా దూరం వెళ్తుందని, ఆ పవర్ చూసి కొందరు అతను గుడ్డిగా ఆడుతున్నాడని పొరపడుతుంటారని అశ్విన్ విశ్లేషించారు. అయితే అభిషేక్ చేయాల్సిన చిన్న మార్పును కూడా అశ్విన్ సూచించారు. "ప్రతి బంతినీ బౌండరీ దాటించాలని చూడటమే అభిషేక్ చేస్తున్న చిన్న పొరపాటు. దానివల్ల కొన్నిసార్లు వికెట్ పారేసుకుంటున్నాడు" అని చెప్పారు. అయినప్పటికీ, అతని షాట్లలో ఉండే క్లారిటీ మరియు టైమింగ్‌ను తక్కువ అంచనా వేయలేమని అశ్విన్ అభిప్రాయపడ్డారు. వరల్డ్ కప్ ఆరంభంలో వరుసగా మూడు సార్లు సున్నాకే అవుట్ అయినప్పుడు అభిషేక్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాడు. సౌతాఫ్రికా పై కేవలం 15 పరుగులకే పరిమితమైనా, జింబాబ్వేతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో 30 బంతుల్లోనే 55 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ రేసులో నిలిచింది. అశ్విన్ లాంటి దిగ్గజ ఆటగాడు అభిషేక్‌ను వెనకేసుకురావడంతో, విమర్శకుల నోళ్లు మూతపడ్డాయి. రాబోయే మ్యాచ్‌ల్లో కూడా అభిషేక్ ఇదే దూకుడును ప్రదర్శిస్తాడని భారత అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- తీర్పు వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com